వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
గురువారం 11 జనవరి 2024

## రూ.12లక్షలు విలువ గల ఎర్రచందనం స్వాధీనం

పీలేరు, జనవరి 10 ప్రభాతవార్త



డీఎఫ్ఓ సంచారదళ నిఘావిభాగం పీలేరు వారికి అందిన రహస్య సమాచారం మేరకు చిత్తూరు జిల్లా పులిచెర్ల మండలం కొత్తపేట వద్ద కాపు కాచి చూడగా వేకువ జామున రొంపిచెర్ల వైపు నుంచి కారు వేగంగా రావడంతో అప్రమత్తమైన మేము కారును ఆపి చూడగా కారును ఆపకుండా వేగంగా వెళ్లారు. ఆకారును సిబ్బందితో కలిసి వెంబడించగా చీకటిలోఏపీ39 హెచ్ఈ 1373 నెంబరు గల కారు వదలి అందులోని వ్యక్తులు పారిపోయారు. కారును పరిశీలించగా అందులో 8 ఎర్రచందనం దుంగలు ఉన్నాయి. వాటి బరువు 208 కేజీలు ఉంది. కారుతో సహా ఎర్రచందనం విలువ రూ.12 లక్షలు ఉంటుందని అంచనా వేశారు. ఈదాడులలో డీఎఫ్ఓ సుబ్బారెడ్డి, ఎఫ్ఆర్ఓ వెంకట రమణ, సిబ్బంది ప్రతాప్, ప్రభుతేజ, వెంకటేష్ ఉన్నారు.

## పాతకక్షల కారణంగా వ్యక్తి దారుణ హత్య

ఓబులవారిపల్లె, జనవరి 10, ప్రభాతవార్త



మండల కేంద్రమైన ఓబుల వారిపల్లెలో పాత కక్షల కారణంగా కత్తులతో దాడి చేసి బుధవారం స్థానిక మర్రిచెట్టు వద్ద జంగయ్య (40) అనే వ్యక్తిని శివ శంకరా పురానికి చెందిన సిద్దయ్య మరో ఇద్దరు కత్తులతో దాడి చేసి హత్య చేసినట్లు చూసినవారు, ప్రత్యక్ష సాక్షులు ఓబులవారిపల్లె పోలీసులు తెలిపారు. వివరాల్లోకి వెళ్తే హత్య చేసిన సిద్దయ్య మేనమామను 25 సంవత్సరాల కిందట హత్య చేయడంతో అది మనసులో ఉంచుకొని జంగయ్య పైన పలుమార్లు ప్రత్యర్థులు హత్య చేసేందుకు ప్రయత్నించినా తప్పించుకునే వారని ఒక సారి సినిమా హాల్లో ఈత కొడుతున్న బావిలో రేణిగుంట వద్ద పంట పొలాల్లో నాలుగు సార్లు దాడులు చేసినా తప్పించుకొని తిరుగుతూ ఉండే వాడు. ఈ క్రమంలో బుధవారం వారి చేతిలో హతమయ్యాడని తెలిపారు. మృతుని బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి శవ పరీక్ష నిమిత్తం రాజంపేట ప్రభుత్వాసుపత్రికి తరలించి నిందితుల కోసం గాలిస్తున్నట్లు ఓబులవారిపల్లె పోలీసులు తెలిపారు.

# పవన్ కళ్యాణ్ పట్టుబట్టారు

## ఎల్లటూరికి ఛాన్స్?

### వందశాతం రాజంపేట అసెంబ్లీ స్థానం జనసేనకే!

**రాజంపేట నియోజకవర్గం జనసేన పార్టీ నాయకుడు వెల్లటూరు శ్రీనివాసరాజు**

రాజంపేట జనవరి 10 ప్రభాతవార్త



రాష్ట్రంలో జనసేన కోరే స్థానాలలో రాజంపేట స్థానం కచ్చితంగా జనసేన పార్టీ కావాలని పవన్ కళ్యాణ్ పట్టుబట్టారని తనకు తప్పకుండా రాజంపేట నుంచి జనసేన టీడీపీ సమ్మేళనంతో అసెంబ్లీ స్థానానికి పోటీ చేసేందుకు అవకాశం దక్కుతుందని,రాజంపేట నియోజకవర్గం జనసేన పార్టీ నాయకుడు వెల్లటూరు శ్రీనివాసరాజు అన్నారు. పది రోజుల నుంచి రహస్యంగా హైదరాబాదులో టికెట్ కోసం మకాం వేసిన ఆయన భుదవారం,రాజంపేటకు చేరుకున్నారు,ఈ సందర్భంగా రాజంపేట జనసేన పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్‌కు జనసేన పార్టీ తరపున కొన్ని సీట్లు కేటాయించడం జరుగుతుందన్నారు. ఇది తెలుగుదేశం అధినేత చంద్రబాబు నాయుడు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ రెండు పార్టీల సమ్మేళనంతో పార్టీ టికెట్లను కేటాయించుకోవడం జరుగుతుందన్నారు. ఈ నేపథ్యంలో పవన్ కళ్యాణ్ జనసేన పార్టీకి కొన్ని అసెంబ్లీ స్థానాలు, కొన్ని పార్లమెంటు స్థానాలు అడగడం జరిగిందన్నారు. వాటితో పాటు రాయలసీమకు సంబంధించి కడప ఉమ్మడి జిల్లాల్లో రాజంపేట,రైల్వేకోడూరు స్థానాలను జనసేనకు కేటాయించాలని అడగడం జరిగిందన్నారు. అయితే రెండిట్లో ఏదైనా ఒక స్థానాన్ని కోరుకోమని అడిగినట్లు కూడా తెలిసిందన్నారు. అయితే రెండిట్లో ఏదైనా ఒక స్థానాన్ని కోరుకోమని అడిగినట్లు కూడా తెలిసిందన్నారు. అదే అయితే రాజంపేట స్థానం కచ్చితంగా జనసేన కావాలని రెండు పార్టీల సమ్మేళనంతో రాజంపేట నియోజకవర్గానికి జనసేన అభ్యర్థి బరిలో ఉండాలని గట్టిపట్టు పట్టినట్లు కూడా తెలిపారు అన్నారు.ఇదే విషయమై పవన్ కళ్యాణ్ జనసేన నాయకులు తనకు రాజంపేట స్థానం నూటికి నూరు శాతం జనసేనకేనని అక్కడి నుంచి బరిలో నిలిచేది శ్రీనివాస రాజేనని తెలిపారన్నారు. పూర్తి స్థాయిలో అధిష్టానం నుంచి హామీ తీసుకునేందుకే ఇన్ని రోజులు అక్కడే మకాం పెట్టి విషయం తెలుసుకోవడం జరిగిందని శ్రీనివాసరాజు తెలిపారు. రాజంపేట నియోజకవర్గంలో ఇప్పటికే అన్ని గ్రామాలలో జనసేన పార్టీ తరపున పార్టీ కార్యకర్తలతో కలిసి ప్రచారం చేయడం జరిగిందన్నారు.అనేక గ్రామాలలో వైసీపీ ఇతర పార్టీలకు చెందిన కార్యకర్తలను ఓటర్లు కూడా జనసేన పార్టీలోకి ఆహ్వానించి కండువా కప్పి చేర్చుకోవడం జరిగిందన్నారు. ఇప్పటికే చాలా గ్రామాలలో వందలాది మందిని జనసేన పార్టీలో తమ ఆధీనంలో చేర్చడం జరిగిందన్నారు. గ్రామాలలో ప్రజలు,ఓ స్థాయి నాయకులు, యూత్, మహిళలు, పవన్ కళ్యాణ్ ఆశయాలు పట్ల ఆసక్తిగా ఉన్నారన్నారు.అన్ని పార్టీల కంటే జనసేన పార్టీకి గ్రామాలలో ఆదరణ పొందిందని ఆయన తెలియజేశారు. అవసరమైతే రాష్ట్రం లో కేటాయించే సీట్లలో ఒక సీటును తెలుగుదేశానికి కేటాయించైనా రాజంపేట అసెంబ్లీ స్థానాన్ని మాత్రం కచ్చితంగా కేటాయిస్తానని జనసేన అధి నాయకుడు పవన్ కళ్యాణ్ గట్టి హామి భుజం తట్టి ఇచ్చారన్నారు. నీవు ఎలాంటి అనుమానాలు పెట్టుకోకుండా నీ వంతు నీవు పట్టుదలగా నిత్యం ప్రజల్లో ఉండి ప్రచారం చేసుకోవాలని చెప్పారన్నారు. ఆయన ఆశయ సాధన తోనే తాను పార్టీ తరపున పల్లెల్లో పర్యటించి పవన్ కళ్యాణ్ సిద్దాంతాలను ప్రజలకు తెలియ జేస్తానని పేర్కొన్నారు.

# రాజ్యసభకు మేడా రఘునాథరెడ్డి

## అమర్నాథ్‌రెడ్డికి అసెంబ్లీ టికెట్

### పదవులు పంచిన సిఎం





రాజంపేట అర్బన్, జనవరి 10 ప్రభాతవార్త

రాజంపేట రాజకీయాలు ఊహించని మలుపులు తిరిగాయి. ఎన్నికల ముందు సంచలనాలకు మారుపేరు రాజంపేట మరోసారి అదే ఒరవడిని సృష్టించింది. అధికార వైకాపాలో ఊహించని మార్పులు చోటు చేసుకున్నాయి. అనూహ్య రాజకీయాలు తెరమీదకు చేరాయి. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చివరి నిముషంలో రాజంపేట నేతలకు జాక్‌పాట్ ఆఫర్ చేశారు. సిట్టింగ్ ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డికి బదులు మేడా కన్‌స్ట్రక్షన్ అధినేత రఘునాథ్‌రెడ్డిని అసెంబ్లికి పోటీ చేయాలని సిఎం సూచించారు. అందుకు రఘునాథ్‌రెడ్డి అంగీకరించలేదు. గత 2 రోజులుగా రాజంపేట అసెంబ్లి టిక్కెట్ ఖరారు చేసేందుకు వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ ఐవిఆర్ఎస్ ద్వారా సర్వే నిర్వహించింది. సర్వేలో మేడా రఘునాథ్‌రెడ్డి, అమర్‌నాథ్‌రెడ్డిల పేర్లను ప్రస్తావించడం జరిగింది. ఆ తర్వాతనే సిఎంఒ నుంచి మేడా రఘునాథ్‌రెడ్డికి పిలుపు అందింది. ఈ మేరకు రఘునాథ్‌రెడ్డి బుధవారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని కలిశారు. మల్లికార్జునరెడ్డి స్థానంలో అమర్‌నాథ్‌రెడ్డికి అవకాశం కల్పిస్తున్నట్లు సిఎం చెప్పారని సమాచారం. అందుకు బదులుగా రఘునాథ్‌రెడ్డికి రాజ్యసభకు పంపేందుకు సిఎం ఆఫర్ ఇచ్చారు. అందుకు రఘునాథ్‌రెడ్డి అంగీకరించినట్లు సమాచారం. పార్టీ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని అసెంబ్లి టిక్కెట్ అమర్‌నాథ్‌రెడ్డికి ఇవ్వాలని నిర్ణయించినట్లు సిఎం స్పష్టం చేశారు. పార్టీ కోసం అందరూ కష్టపడి పనిచేయాలని ఆదేశించారు. ఫిబ్రవరిలో జరిగే రాజ్యసభ ఎన్నికల్లో వైకాపా తరపున అభ్యర్థిగా రఘునాథ్‌రెడ్డిని నిలిపేందుకు సిఎం ప్రకటించడంతో ఆయన వర్గీయుల్లో ఆనందం వ్యక్తమవుతోంది. మరోవైపు మల్లికార్జునరెడ్డి వర్గీయులు త్వరలో జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో తమ నేతకు సిఎం అవకాశం కల్పిస్తారని చెబుతున్నారు. ఇదిలా ఉండగా రాజంపేట వైకాపా టిక్కెట్ ఆశిస్తున్న గాలివీటి మదన్‌రెడ్డిని ఎంపి మిథున్‌రెడ్డి సిఎం వద్దకు పిలుచుకువెళ్లారు. వచ్చే ఎన్నికల్లో పార్టీ కోసం కష్టపడి పనిచేయాలని భవిష్యత్తులో మంచి అవకాశం కల్పిస్తామని సిఎం మదన్‌కు భరోసా ఇచ్చారని తెలిసింది.

# పేదల ఆకలి తీర్చడమే తెదేపా ధ్యేయం

### బాబుషూరిటీ- భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో తెదేపా జాతీయనేత నల్లారి

పీలేరు, జనవరి 10 ప్రభాతవార్తః



పేదలు సామాన్యులు మద్యతరగతి కుటుంబాల కోసం చంద్రబాబు ప్రవేశపెట్టిన పండుగ కానుకలు రద్దుచేయడం దుర్మార్గమని తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి వైసీపీ ప్రభుత్వం పై మండిపడ్డారు. పీలేరు పట్టణంలోని రాజీవ్‌నగర్ కాలనీ తాటిమాను కాలనీ తదితర ప్రాంతాల్లో బాబుషూరిటీ- భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో పాల్గొని వచ్చే ఎన్నికల్లో చంద్రబాబు ప్రవేశపెట్టిన పథకా లను ప్రజలకు వివరించారు. మహిళలు, అభిమానులు పూలమాలలు , హారతులతో పెద్దఎత్తున స్వాగతం పలికారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్‌తోఫా, సంక్రాంతి కానుక, క్రిస్మస్ కానుక, పెళ్లి కానుకలు లాంటి తెదేపా ప్రవేశ పెట్టిన పథకాలను రద్దుచేసి ప్రజలను మోసం చేసిన జగన్‌మోహన్‌రెడ్డికి ప్రజల్లో వచ్చి ఓటు అడిగే హక్కు కోల్పోయాడన్నారు. తెదేపా అధికారంలోకి వచ్చిన వెంటనే వైసీపీ రద్దుచేసిన పథకాలను పునరుద్దరిస్తామన్నారు. పేదల కడుపు నింపడానికి అన్నా క్యాంటీన్ పేరిట రూ.5కే నాణ్యమైన భోజనం అందిస్తామని పేదలు, కార్మికులు ఆకలి తీర్చడమే తెదేపా ధ్యేయమన్నారు. ఈకార్యక్రమంలో తెదేపా, జనసేన నాయకులు కార్యకర్తలు మహిళా సంఘాలు, నల్లారి అభిమానులు పాల్గొన్నారు.

### అవసరం లేని వస్తువులు

# స్ట్రాంగ్ రూముల నుండి తొలగించాలి

## జెసి ఫర్మాన్ అహ్మద్ ఖాన్

రాయచోటి,జనవరి10,ప్రభాత వార్త :



జిల్లాలోని ఖజానా కార్యాలయ స్ట్రాంగ్ రూములలో వివిధ ప్రభుత్వ శాఖలు బద్రపరిచిన అవసరం లేని వస్తువులను తొలగించాలని జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ పంబంధిత అధికారులకు సూచించారు. బుధవారం కలెక్టరేట్‌లోని విడియో కాన్పరెస్ హాలు పందు ఆయన ట్రెజరీ కార్యాలయ స్ట్రాంగ్ రూములలో భద్రపరిచిన వస్తువులుపై ఖజాన అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ త్వరలో జగరబోయో సాధారణ ఎన్నికల్లో నేపథ్యంలో అన్నమయ్య జిల్లా ట్రెజరీ కార్యాలయ స్ట్రాంగ్ రూములలో బద్రపరిచిన అవసరం లేని వస్తువులను వెంటనే తోలగించాలని సంబంధిత అధికారులకు అదేశించారు.

### వైఎస్ఆర్ జిల్లాలో

## 16 మంది ఎస్సైలు బదిలీ

### - ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్

కడప క్రైం, జనవరి 10, ప్రభాతవార్త:



వైఎస్ఆర్ కడప జిల్లాలో పని చేస్తున్న 16మంది ఎస్సైలను బదిలీ చేస్తూ ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. వారి వివరాలిలా ఉన్నాయి. చిన్న చౌకు ఎస్సై తులసీ నాగ ప్రసాద్ రాజుపాలెం బదిలీ అయ్యారు. రాజు పాలెం ఎస్సై రాజగోపాల్ కడప వీఆర్‌కు, గోపవరం ఎస్సై చంద్ర శేఖర్ తాళ్లప్రొద్దుటూరుకు, తాళ్లప్రొద్దుటూరులోని మోహన్ కడప వీఆర్‌కు, తొండూరులో పని చేస్తున్న హనుమంతు తల మంచి పట్నం పీఎస్‌కు, తల మంచి పట్నంలోని గోపి నాథ్‌రెడ్డి కడప వీఆర్‌కు, కడప వీఆర్‌లో పనిచేస్తున్న లక్ష్మీనారాయణను తొండూరు ఎస్సైగా బదిలీ చేశారు. కడప టుటౌన్‌లో పని చేస్తున్న జయరాములును బి.కోడూరు కు, అక్కడ పని చేస్తున్న వెంకటరమణను కడప వీఆర్‌కు, కడప వీఆర్‌లో పనిచేస్తున్న కొండారెడ్డిని చాపాడుకు, అక్కడ పని చేస్తున్న మైనుద్దీన్‌ను ముద్దనూరు పీఎస్‌కు బదిలీ అయ్యారు. వీరితో పాటు ముద్దనూరు ఎస్సై చంద్ర మోహన్‌ను కడప తాలూకాకు, అక్కడ పనిచేస్తున్న రామకృష్ణను ప్రొద్దుటూరు టుటౌన్ అప్‌గ్రేడ్ పీఎస్‌కు, అక్కడ పనిచేస్తున్న సురేష్‌ను మైల వరానికి, మైలవరంలో పనిచేసే కృష్ణయ్యను కడప వన్‌టౌన్‌కు, పులివెందుల్లో పని చేస్తున్న హాజీవల్లీని కడప తాలూకా పీఎస్‌కు బదిలీ చేస్తూ ఎస్పీ ఉత్తర్వులు జారీ చేశారు.

# రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**రైతు భరోసా కేంద్రం ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే నవాజ్‌బాషా**





రామసముద్రం, జనవరి 10 ప్రభాతవార్త :

రామసముద్రం మండలంలో ఎమ్మెల్యే నవాజ్‌బాషాచే సచివాలయ, రైతు భరోసా కేంద్రాలను బుధవారం ప్రారంభించారు.ఈ ప్రారంభోత్సవాలు మాలేనత్తం జిల్లా ఎక్స్‌క్యూటీవ్ మెంబర్ కొండూరు క్రిష్ణారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని, జగన్‌మోహన్‌రెడ్డి రైతుల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు పెట్టి అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రికే దక్కుతుందన్నారు. రామసముద్రం మండలం అంటే నాకు ప్రత్యేక అభిమానమని, నాపై నమ్మకం ఎక్కువని, ఆ ప్యాయత, అనుబంధాలు అధికంగా ఓటర్లు చూపుతున్నారన్నారు. ఇది ఓర్వలేని ప్రతిపక్షాలు బురద చల్లుతున్నారన్నారు. మండలంలో కోరిన విధంగా అభివృద్ధి చేశాను కాబట్టే, నన్ను అదరించి రాబోయే ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిపిస్తా రన్నారు. అనంతరం ఆయుస్మాన్ భారత్ హెల్త్‌నెస్ సెంటర్‌ను ప్రారంభించారు. మండల ప్రజలంటే నాకు అభిమానం వస్తొందని ఎనలేని ప్రమ అని అన్నారు. కేసిపల్లె సచివాయం, ఆర్‌బికే కేంద్రాలను ఎమ్మెల్యేతోపాటు వైస్ ఎంపిపి రమణా రెడ్డి, సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డిలు ప్రారంభోత్సవం చేశారు. మినికి సర్పంచ్ జమున సుబ్బారెడ్డి, చొక్కాండ్లపల్లె బిసి నాయకులు గెవెన్న ప్రారంభం చేశారు. గ్రామ స్వరాజ్యం సహకారం కావాలన్నా తమతోనే సాధ్యమన్నారు. పెద్దకురపల్లె గ్రామ సచివాలయంను సర్పంచ్ రెడ్డప్ప నాయుడు, ఉపసర్పంచ్ దొర బాబు, మైనార్టీ నాయకులున సర్దార్‌బాషా, హరి, నడింపల్లి, కాప్పల్లే సచివాలయాన్ని జడ్పిటిసి రామచంద్రరెడ్డి, సర్పంచ్ ఆదినారాయణ, తిప్పరాజు ప్రారంభించారు. చెంబకూరు కమ్మవారిపల్లె సచివాలయంను ప్రారంభం చేసిన పంచాయితీ అభివృద్ధి ఛైర్మెన్ జికే చంద్ర, వైస్ ఎంపిపి గంగాధర్ నాయుడు ప్రారంభించారు. మండల కేంద్ర సచివాలయంను ప్రారంభం చేసిన సీనియర్ నాయకులు బాస్కర్‌గౌడు, ఎంపిటిసి మస్తాన్, కోలహరినాథ్, గబ్బురిబాబు, కార్యక్రమంలో పాల్గొన్న ఎంపిపి కుసుమ కుమారి, రామచంద్రారెడ్డి, సింగిల్‌విండో కేశవరెడ్డి, మండల వైసిపి కన్వీనర్ నందరెడ్డి, వైస్ ఎంపిపి రమణారెడ్డి, భాస్కర్‌గౌడు, గంగాధర్‌నాయుడు, బిసి నాయకులు గెవెన్న, బిసి జిల్లా మెంబర్ బాలాజి, రాధారెడ్డి, తిమయ్యరెడ్డి వీరే గౌడు, క్రిష్ణప్ప, వైసిసి జిల్లా బిసిసెల్ జనరల్ సెక్రటరీ బాలాజి, నారాయణ స్వామి, అధికారులు ఎంపిడిఓ నారాయణస్వామి వ్యవసాయ అధికారిని దీక్ష కుమారి, ఎస్ఐచంద్రశేఖర్, డిటి శ్రీనివాసులురావు, ఏపిఓ గౌరీశంకర్, సుబ్రమణ్యం, డాక్టర్లు రెవెన్యూ సిబ్బంది, సచివాలయం సిబ్బంది, కార్యదర్శులు విఆర్ఓలు, మండల ప్రజలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

-: లోపలి పేజీల్లో :-

జీఓ నెం.512ను రద్దు చేయాలి 2లో

కరెంట్ షాక్‌తో రైతు మృతి 2లో

డ్రైనేజీ కాలువల నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి 2లో

## కరెంట్ షాక్‌తో రైతు మృతి

ముద్దనూరు, జనవరి 10, ప్రభాతవార్త



ముద్దనూరు మండలంలోని కోనాపురం గ్రామం నందు పొలంలో నీటి మోటార్ ఆన్‌చేసేందుకు వెల్లి ప్రమాదవశాత్తు కరెంట్ తగలడంతో బుధవారం రోజు ఒక వ్యక్తి మృతి చెందాడని సీఐ నరేష్‌బాబు తెలిపారు. వివరాళ్లోకి వెలితే కోనాపురం గ్రామానికి చెందిన 40సంవత్సరాల చెప్పలి సిద్ధయ్య తనకు గల 1ఎకరా 10సెంట్లలో వేసిన వంకాయ, మిరపతోటలో నీటి మోటార్‌ను ఆన్‌చేసేందుకు వెల్లి ప్రమాదవశాత్తు షాక్ గురయ్యితే కుటుంబ సభ్యులు చికిత్స కోసం 108లో ప్రొద్దుటూరు ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మరణించాడు. భార్య హసీన ఫిర్యాదుమేరకు పోలీసులు సంఘటనాస్థలానికి చేరుకొని మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

## దివ్యాంగులకు బ్యాటరీ ట్రై సైకిళ్లను పంపిణీ

ప్రొద్దుటూరు, జనవరి 10, ప్రభాతవార్త



ప్రొద్దుటూరు పురపాలక సంఘం పరిధిలోని అనిబిసెంట్ మున్సిపల్ ఉన్నత పాఠశాల మైదానంలో బుధవారం దివ్యాంగులకు ట్రై సైకిళ్లను ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ బీమునిపల్లె లక్ష్మీదేవి నాగరాజు, కౌన్సిలర్‌లు కమాల్‌బాష, పట్టణ అధ్యక్షులు కామిశెట్టిబాబు, వైసిపి జిల్లా అధికార ప్రతినిధి పగిడాల దస్తగిరి, ఏపి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి సుధాకర్‌మాదిగ, వైసిపి నాయకులు ఎద్దుల రాయపురెడ్డి పాల్గొన్నారు.

## డ్రైనేజి కాలువల నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజ

ప్రొద్దుటూరు, జనవరి 10, ప్రభాతవార్త



ప్రొద్దుటూరు పురపాలక సంఘం పరిధిలోని 14వ వార్డు షావలి అపార్ట్ మెంట్ దగ్గర ఏడు లక్షల రూపాయల అంచనా వ్యయంతో డ్రైనేజి కాలువల నిర్మాణానికి బుధవారం ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి భూమిపూజ చేశారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రొద్దుటూరు పురపాలక సంఘం పరిధిలో ప్రజలకు అవసరమైన అన్ని మౌళిక వసతులు ఏర్పాటుచేస్తున్నామని పేర్కొన్నారు. తాగునీరు రోడ్లు, మురుగునీటి కాలువలతో పాటు ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పారిశుధ్య వ్యవస్థను మెరుగుపరిచేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. ఇటీవలే పట్టణ ప్రజలకు రోజు తాగునీరు అందించేందుకు రూ.150 కోట్లతో అమృత్ పథకం పూర్తి చేశామన్నారు. ఏ వార్డులోనైన సమస్యలు నెలకొని ఉంటే స్థానిక కౌన్సిలర్ ద్వారా తమ దృష్టికి తెస్తే తక్షణమే పరిష్కరించే ఏర్పాటుచేస్తామని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ భీమునిపల్లె లక్ష్మిదేవి నాగరాజు, మున్సిపల్ వైస్‌చైర్మెన్ సీఎస్ ఖాజామొహిద్దీన్, కౌన్సిలర్‌లు జీలానిబాష, మన్నెసత్యం, కమాల్‌బాష, కోఆప్షన్ సభ్యులు మల్లికార్జున యాదవ్, మున్సిపల్ డీఈ వెంకటరమణ పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

రాజుపాళెం,జనవరి10,ప్రభాతవార్త



మండల పరిదిలోని తొండల దిన్నె గ్రామానికి చెందిన గాలి పోతుల రవి రాజు (57) అనే వ్యక్తి బుదవారం మృతి చెందాడు మృతుడికి భార్య ఇద్దరు కుమారులు ఉన్నారు. ఈ విషయమై ఏఎస్ఐ సిద్ధయ్య కేసు నమోదు చేసి దరాప్తు చేస్తున్నట్లు తెలిపారు. వివరాలలోకి వెళ్ళితే మృతుడు రవిరాజు పొలం పని నిమిత్తం మొటారు సైకిల్‌పైన వెళ్ళుతున్న సమయంలో ఎద్దుల బండిని తప్పించ బోయి అదుపుతప్పి క్రింద పడి గాయాల పాలు కాగా చికిత్స నిమత్తం ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందినట్లు తెలిపారు.

## 41వ వార్డులో వై ఏపీ నీడ్స్ జగన్

ప్రొద్దుటూరు, జనవరి 10, ప్రభాతవార్త



ప్రొద్దుటూరు పురపాలక సంఘం పరిధిలోని 41వ వార్డు 44 వ సచివాలయం పరిధిలో బుధవారం వార్డు వైసిపి ఇన్చార్జ్ ఆంజనేయులు ఆధ్వర్యంలో వై ఏపి నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సంధర్భంగా ముఖ్య అతిధులుగా పాల్గొన్న మున్సిపల్ చైర్‌పర్సన్ భీమునిపల్లె లక్ష్మిదేవి నాగరాజు మాట్లాడుతూ పేద కుటుంబాలకు ఆర్ధిక భరోసా కల్పిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల వల్ల ప్రతి ఇంటికి లబ్ది చేకూరింది అనడంలో సందేహం లేదన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు గంజికుట రామసుబ్బమ్మ, కమాల్‌బాష, అనిల్ కుమార్, కోఆప్షన్ సభ్యులు మల్లికార్జునయాదవ్, వైసీపీ నాయకులు రావులకొల్లు నాగేంద్ర, సంజీవకర్ణ ఏసీబి మునిరత్నం సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## బాబు ష్యూరిటి భవిష్యత్తుకు గ్యారెంటీలో మౌనికా రెడ్డి

ప్రొద్దుటూరు, జనవరి 10, ప్రభాతవార్త



ప్రొద్దుటూరు మండలం కొత్తపల్లి పంచాయతీ పరిధిలోని సాయి రాజేశ్వరి కాలనీలో బుధవారం నిర్వహించిన బాబు ష్యూరిటి భవిశ్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో ప్రొద్దుటూరు టిడిపి ఇంచార్జ్ జీవి ప్రవీణ్ కుమార్‌రెడ్డి సతీమణి మౌనికారెడ్డి, సోదరి హరితారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికి వెల్లి తెలుగుదేశం పార్టీ ప్రకటించిన మినీ మేనిఫెస్టోలోని సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు పంపిణి చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి శ్రీనివాసులుయాదవ్, హోటల్ మధు, మాజీ కౌన్సిలర్ భాగ్యమ్మ, రమాజి ఓబు లేస్, టీఎన్‌టీయూసీ పట్టణ అధ్యక్షులు తమ్మిశెట్టి శ్రీనివాసులు, పట్నం మాబాష, గౌస్‌మొహిద్దీన్, నందమూరి షరీఫ్, ద్వారకానగర్ దాసరి సుధాకర్ యాదవ్, మైనార్టీ నాయకులు కమాల్‌బాష, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 17న శ్రీకృష్ణదేవరాయల 533వ జయంతి వేడుకలు

కడప వైద్యవిభాగం, జనవరి 10, ప్రభాతవార్త:

ఈనెల 17వ తేదీ ఉదయం 10 గంటలకు స్థానిక కళాక్షేత్రంలో శ్రీకృష్ణదేవరాయల వారి 533వ జయంతి వేడుకలు జరపనున్నట్లు బలిజ కుల బంధువు ఏపీఎస్‌ఆర్టీసీ యూనియన్ నాయకుడు ఎస్.శ్రీనివాసులు తెలిపారు. శ్రీకృష్ణదేవరాయలు చిత్రపటానికి పలాభిషేకం, జ్యోతి ప్రజ్వలన చేయడం జరుగుతుందని అనంతరం కేక్ కట్ చేసి పలు కార్యక్రమాలు ఉంటాయని బలిజ సంక్షేమ సంఘం (కాపునాడు) ఆధ్వర్యంలో జరుగుతాయని తెలిపారు. కావునా కార్యక్రమానికి బలిజ కులస్థులందరూ వచ్చి విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## జీఓ నెం.512ను రద్దు చేయాలి

రైతు సేవాసమితి జిల్లా అధ్యక్షుడు రమణ

చాపాడు, జనవరి 10, ప్రభాతవార్త



రైతులకు న్యాయ విభాగంలో నష్టం చేకూర్చే పద్ధతిలో ప్రభుత్వం తీసుకు వచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ 2023 చట్టాన్ని రద్దు చేయాలని కోరుతూ బుధవారం రైతు సేవాసమితి జిల్లా అధ్యక్షుడు ఏవి రమణ తహసీల్దార్ యామినీకి వినతిపత్రం అందచేశారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ చట్టం ద్వారా రైతులకు భూములపైన, స్థలాలపైన సర్వహక్కులు కోల్పోయే ప్రమాదం ఉందని వాటిపైన ఏమైన లావాదేవీలు చేసుకోవాలంటే రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రత్యేక అధికారి ద్వారా, ప్రత్యేక కమిటీ ద్వారా పనిచేసుకోవాల్సిన పరిస్థితి వస్తుందని ఇటువంటి పరిస్థితులలో అధికారులు కానీ, కమిటీ వారు కానీ అధికార పార్టీ చెప్పుచేతుల్లో ఉంటారని వారి వల్ల రైతులకు నష్టం చేకూరే పరిస్థితి ఉందని టైటిలింగ్ యాక్ట్ 2023 చట్టాన్ని రద్దు చేయాలని లేనిపక్షంలో న్యాయవాదులతో రైతులకుచట్టంపై అవగాహణ కల్పించి చట్టం వలన కలిగే పరిణామాలను వివరించి ఉద్యమిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో నియోజికవర్గ నాయకుడు రామాంజినేయులు, వెంకటేషు, బాస్కర్, బ్రహ్మయ్య, పలువురు పాల్గొన్నారు.

## యువకుని చికిత్సకు రూ. 5లక్షల ఎల్‌ఓసి అందించిన ఎమ్మెల్యే

ప్రొద్దుటూరు, జనవరి 10, ప్రభాతవార్త



ప్రొద్దుటూరు పట్టణం బాలాజి నగర్‌లో నివసించే అక్బర్ అనే ముస్లిం యువకునికి రెండు కిడ్నీలు పని చేయకపోవడంతో హైదరాబాద్ కార్పొరేట్ వైద్యులు లివర్ ట్రాన్స్పటేషన్ చేయాలని రూ. 12లక్షలు ఖర్చవు తుందని సూచించిన నేపధ్యంలో బాధితులు ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి దృష్టికి తెచ్చిన వెంటనే సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే వారం లోపలనే ఐదు లక్షల రూపాయల ఎల్‌ఓసి తెప్పించి వారికి బుధవారం అందజేశారు. ఈ సంధర్భంగా వారు శాసన సభ్యులు రాచమల్లు శివప్రసాద్‌రెడ్డికి, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## ఎకో పార్క్ అభివృద్దికి రూ. 1,08,500 విరాళం

ప్రొద్దుటూరు అర్బన్, జనవరి 10, ప్రభాతవార్త



శ్రీ రాజీవ్‌గాంధీ నేషనల్ పార్క్ (ఎకో పార్క్)లో 500 మొక్కలను సంరక్షించడానికి డ్రిప్ పైపులు అవసరం కాగా అందుకు సంబంధించిన నిధి 28,500ల రూపాయల చెక్కును ప్రముఖ హృద్రోగ నిపుణుడు డాక్టర్ పాతకోట శ్రీనాథ్‌రెడ్డి బుధవారం ఎకో పార్క్‌లో సబ్ డియఫ్ఓ దివాకర్, ఎఫ్ఆర్ఓ హేమాంజలి, డీఎఫ్ఆర్వోలకు అందించారు. 500మొక్కలు పెంచడానికి మూడు నెలల క్రితమే రూ. 80వేను అందించిన విశయం విదితమే. ఈ సందర్భంగా సబ్ డిఎఫ్ఓ దివాకర్ మాట్లాడుతూ 500మొక్కలు నాటడానికి సంరక్షించడానికి మొత్తంగా లక్ష ఎనిమిది వేల రూపాయలను విరాళంగా ఇచ్చిన డాక్టర్ పాతకోట శ్రీనాథరెడ్డిని కొనిఆడుతూ స్వయంగ వైద్య వృత్తిలో ఉండటం వల్ల కాలుష్యం లేని ఆక్సీజన్ ఆరోగ్యానికి మంచిదని వాకర్లకు అందించాలని గొప్ప మనస్సుతో ఆయన ఈ విరాళం అందించారన్నారు. డాక్టర్ శ్రీనాథ్‌రెడ్డి మాట్లాడుతూ పార్కు అభివృద్ధికి తనవంతుగా సహాయం అందించడం ఆనందాన్నిచ్చిందన్నారు.

## వృద్ధులకు దుస్తుల పంపిణి

ప్రొద్దుటూరు, జనవరి 10, ప్రభాతవార్త



ప్రొద్దుటూరు పట్టణంలోని మదర్‌థెరిస్సా సేవా వృద్ధాశ్రమంలో అమ్మ హెల్పింగ్ హ్యాండ్స్ కువైట్ ఆధ్వర్యంలో అన్నమయ్య జిల్లా పుల్లంపేట మండలం రామక్కగారి పల్లె గ్రామానికి చెందిన గన్నే సురేంద్రనాయుడువాణి విశ్వనాథ్ కుమారుడు 3వ పుట్టినరోజు సంధర్భంగా వృద్ధులకు అన్నదానం దుస్తులు పంపిణి చేశారు. ఈ సంధర్భంగా శూలం లక్ష్మిదేవి మాట్లాడుతూ అమ్మహెల్పింగ్ హ్యాండ్స్ కువైట్ వారు ప్రొద్దుటూరులో దాదాపు రూ.3లక్షల రూపాయల వరకు సహాయ సహకారాలు అందించారని, అందుకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమానికి ప్రముఖ చిన్నపిల్లల డాక్టర్ పవన్‌కుమార్, వికసిత ఫౌండేషన్ అధ్యక్షులులక్ష్మిదేవి, భారతియాదవ్, దేవిక, కొండయ్య పాల్గొన్నారు.

## జగన్‌రాజు సమక్షంలో వైసిపి కుటుంబాలు టిడిపిలో చేరిక

రాజంపేట అర్బన్, జనవరి 10 ప్రభాతవార్త



టిడిపి జిల్లా అధ్యక్షులు చమర్తి జగన్‌మోహన్‌రాజు సమక్షంలో పలువురు వైసిపి నేతలు తెలుగుదేశం పార్టీలో బుధవారం చేరారు. ఒంటిమిట్ట మండలం సాలాబాదు గ్రామంలో మాజీ ఎంపిపి లంకా మల్లేశ్వర్ రెడ్డి, పిడుగు శేషారెడ్డి, వెంకట రామిరెడ్డితో పాటు ఒంటిమిట్ట సుబ్బయ్య, 110 కుటుంబాలు టిడిపిలో చేరినట్లు జగన్‌మోహన్‌రాజు పేర్కొన్నారు. ఈ మేరకు వారికి తెలుగుదేశంపార్టీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా జగన్‌మోహన్‌రాజు మాట్లాడుతూ సాలాబాదు పంచాయతిలో వైసిపి నేతలు టిడిపిలో చేరడంతో పార్టీకి పూర్వ వైభవం వచ్చినట్లేనని పేర్కొన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలతో రాష్ట్రాన్ని సర్వ నాశనం చేసిన జగన్ సర్కార్ గద్దె దిగేంతవరకు ప్రజల్లో పెద్ద ఎత్తున ప్రచారం చేయాలన్నారు. సమిష్టిగా కృషి చేసి పార్టీని పటిష్టం చేసేందుకు కృషి చేయాలని కోరారు. జనసేనపార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటికి వెళ్లి చంద్రబాబు ఆశయాలను తెలుగుదేశంపార్టీ మేనిఫెస్టోలో వివరించాలని కోరారు. ఈ కార్య క్రమంలో టిడిపి నేతలు మామిళ్ల హరి, దత్తాత్రేయ, చౌడయ్య, మోదగల నరసింహులు, హరినాథ్‌రెడ్డి, శంకర్, బివి రమణ, రంతూ, షాహుస్సేన్ పాల్గొన్నారు.

## ఏపీఎన్‌ఆర్టీఎస్ ప్రవాసాంధ్ర భరోసా బీమాకు 500 మంది దరఖాస్తు

కడప కార్పొరేషన్, జనవరి 10, ప్రభాతవార్త



ఏపీఎన్‌ఆర్టీఎస్ ప్రవాసాంధ్ర భరోసా బీమా, ఏపీ ప్రభుత్వం కల్పించిన 50శాతం రాయితీ సందర్భంగా ప్రవాసీ భారతీయ దివస్ రోజున కువైట్ రెడ్డీస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 500 మందికి పైగా నమోదు చేసినట్లు కువైట్ రెడ్డీస్ సంఘం అధ్యక్షులు నాయని మహేష్‌రెడ్డి, అధ్యక్షులు ముమ్మడి వెంకట సుబ్బారెడ్డి తెలిపారు. కుల మతాలకు అతీతంగా 275 ఉచితంగా హవెల్లి ప్రాంతంలో ఉన్న షాబ్ పార్కులో నమోదు చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా నాయని మహేష్‌రెడ్డి మాట్లాడుతూ కంపెనీలో హెల్పర్ పని చేసే వారు ఇంట్లో పని చేసే హౌస్ మెయిడ్, డ్రైవర్, తక్కువ జీతం ఉన్న వారిని గుర్తించి ప్రవాసాంధ్రుల కుటుంబ సభ్యులకు భరోసా ఉన్న ప్రవాసాంధ్ర బీమా కుల, మతాలకు అతీతంగా నమోదు చేయడం జరిగిందన్నారు. అందుకు సహకరించిన ఏపీఎన్‌ఆర్టీఎస్ అధ్యక్షులు మేడపాటి వెంకట్, డైరెక్టర్ ఇలియాస్, వైసీపీ కువైట్ కన్వీనర్ ముమ్మడి బాలిరెడ్డి, రెడ్డీస్ అసోసియేషన్ సభ్యులు మాజీ అధ్యక్షులు మన్నూరు చంద్రశేఖర్‌రెడ్డి, వీపీ రామచంద్రారెడ్డి, ప్రస్తుత కమిటీ అధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి, కొలవల మహేశ్వర రెడ్డి, అరవ వెంకట సుబ్బారెడ్డి, మాజీ ఉపాధ్యక్షులు పులపుత్తూరు సురేష్ కుమార్‌రెడ్డి, పాటూరు వాసుదేవరెడ్డి, నాగిరెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డికి దన్యవాదాలు తెలిపారు.

## వేంపల్లె జడ్పీటీసీ అవినీతిని నిరూపిస్తాం

– రాజీనామాకు సిద్దంగా ఉండాలి

వేంపల్లె, జనవరి 10, ప్రభాతవార్త



వేంపల్లె మండలంలోని జడ్పీటీసీ సభ్యుడు రవికుమార్‌రెడ్డి అవినీతిపరుడని కాదు... అవినీతి నిరూపిస్తే రాజీనామా చేస్తానని పత్రికా ముఖంగా చెప్పాడని, ఈ విషయమై నిరూపించేందుకు తాము సిద్దంగా ఉన్నామని వేంపల్లె టీడీపీ నాయకులు తెలిపారు. సమయం, స్థలం చెబితే ప్రజల సమక్షంలోనే కూర్చుని నీ అవినీతి చిట్టా విప్పుతామని తెలిపారు. నీకు బంకమట్టి లీడ్ ఇచ్చినది నల్లచెరువు పల్లె కానీ నువ్వు దౌర్జన్యంగా అలవలపాడు, నాగూరు చెరువు తెగ్గొట్టి చెరువుల్లోని నీళ్లను వృథా చేసి రైతులకు నష్టం చేసి మట్టిని ఈ చెరువుల నుండి తోలావని వారు అన్నారు. కొండాపురం లీడ్ ఉండగా వేంపల్లె పాపఘ్ని నది నుండి ఇసుక తోలడం అవినీతి అక్రమం కాదా అని వారు ప్రశ్నించారు. విలేకర్లు అడ్డుపడితే వారిపై కేసులు నమోదు చేసి వారిని భయపెట్టడం నిజం కాదా అన్నారు. కేసింగ్ సాయిల్ తంగేడుపల్లె నుండి ఇస్తే నీవు అన్యాయంగా, అక్రమంగా మీ ఊరి రైతులు డీకేటీ సాగు చేసుకుంటూ ఉంటే అందులో నుంచి మట్టిని తవ్వి రిజర్వు ఫారెస్టు నుండి భారీగా కేసింగ్ సాయిల్‌ను తోలడం అన్యాయం, అక్రమం కాదా అన్నారు. వేంపల్లె రోడ్డు వైండింగ్‌లో ప్రభుత్వం నుండి రూ.1.30కోట్లు వస్తే అది లబ్ధిదారులకు ఇవ్వకుండా ఆ డబ్బులు ఏం చేశారో సమాధానం చెప్పాలని వారు డిమాండ్ చేశారు. ఇలా జడ్పీటీసీ సభ్యుడు రవికుమార్‌రెడ్డి ఎన్నో అక్రమాలకు పాల్పడ్డారని నిరూపించేందుకు తాము సిద్దంగా ఉన్నామని తెలిపారు. మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య గురించి సీబీఐతో విచారణ చేయించాలని మా నాయకుడు బీటెక్ రవి సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసి ఆయన నిజాయితి నిరూపించు కున్నారన్నారు. అలాంటి నాయకుడిపై అవినీతిపరుడివైన నువ్వు విమర్శలు చేయడం మానుకోవాలని తెలిపారు. ఎంపీటీసీ సభ్యుడిగా ఇడుపులపాయ నుండి పోటీచేసి వేంపల్లె ఎంపీపీ పదవి దక్కించుకున్నావని, అదే మేజర్ గ్రామ పంచాయతీలో ఒక బీసీ నాయకుడు సాధారణకుటుంబం నుంచి వచ్చినా కూడా ప్రజలు ఆయనను ఆదరించి స్వచ్ఛందంగా ఎన్నుకున్నారన్నారు. కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనరు రామమునిరెడ్డి, స్టేట్ ఫైన్స్ కార్పొ రేషన్ మాజీ డైరెక్టరు షబ్బీర్, నిమ్మకాయల దర్బార్, తెదేపా నాయకులు సుబ్బారెడ్డి, రామాంజనేయరెడ్డి, మైనార్టి నాయకులు తెలంగాణవలి, పూలబక్షు, షేక్ మహమ్మద్, ఇలియాజ్, జబీబుల్లా, మడకా శ్రీనివాసులు, దక్కా రమేష్, వేమ కుమార్, టైర్ల మాబు పాల్గొన్నారు.

## స్వదేశీ సాంకేతికతతో త్వరలో 4జీ సేవలు

కడప వైద్యవిభాగం, జనవరి 10, ప్రభాతవార్త



దేశంలోనే మొదటిసారిగా స్వదేశీ సాంకేతికతతో మరో రెండు నెలల్లో ప్రారంభించబోతున్న మొబైల్ 4జీ సేవల సందర్భంగా బీఎస్ఎన్ఎల్ డివి జనల్ ఇంజినీరు శ్రీనివాస రావు లక్ష్మానాయక్ ఆధ్వర్యంలో బుధవారం కడప కోటిరెడ్డి కూడలి నుంచి ఏడురోడ్ల కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు. అనం తరం వారు మాట్లాడుతూ కడప జిల్లా ప్రజలందరూ మరికొన్ని రోజుల్లో రాబోవు 4జీ సేవలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో శ్రీనివాసరావు, డీఈ లక్ష్మ నాయక్, ఏజీఎం అసోసియేషన్ సంఘ నాయకులు, ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగులు పాల్గొన్నారు.

## యాదవుల ఆత్మీయ సమ్మేళనం

కడప వైద్యవిభాగం, జనవరి 10, ప్రభాతవార్త



కడప నగరంలోని వైఎస్ఆర్ ఆడిటోరియంలో యాదవులు ఆత్మీయ సమ్మేళనం బుధవారం అట్టహాసంగా జరిగింది. ఈ యాదవ ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్య అతిథులుగా డిప్యూటీ సీఎం అంజాద్ బాషా, కమలాపురం ఎమ్మెల్యే రవీం ద్రనాథ్‌రెడ్డి, ఎమ్మెల్సీ రమేష్ యాదవ్, ఆర్టీసీ ఛైర్మన్ మల్లికార్జునరెడ్డి, నగర మేయర్ సురేష్‌బాబు హాజరై మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి యాదవులకు పెద్దపీట వేశారని యాదవ కులానికి అనేక పదవులు ఇచ్చారని కొనియాడారు. అనంతరం పెద్దఎత్తున నాయకుల సమక్షంలో కొప్పల శివయాదవ్ వైఎస్ఆర్‌సీపీలో చేరడం సంతోషకరమన్నారు. యాదవ సంఘం జిల్లా అధ్యక్షులు గా బీసీ సంఘానికి జిల్లా ప్రధాన కార్యదర్శిగా పని చేసిన జిల్లాలోని నలు మూ లల ప్రజలలో బహుజనులతో ఎంతో ఉన్నతమైన స్థానాన్ని పొందానని కొప్పల శివయాదవ్ తెలిపారు. కార్యక్రమంలో జడ్పీ వైస్‌ఛైర్మన్ బాలయ్య యాదవ్, మార్కెట్ యార్డు ఛైర్‌పర్సన్ గంగాదేవి, నగర అధ్యక్షులు సుబ్బారెడ్డి, అఫ్జల్ ఖాన్, వెంకట సుబ్బమ్మ, సురేష్ యాదవ్, గోపాల్ స్వామి, కళాయాదవ్, నాయ కులు, మహిళా నాయకురాలు యాదవులు పాల్గొన్నారు.

## బ్లడ్ గ్రూప్ తెలుసుకోవడం అవసరం

కడప ఎడ్యుకేషన్, జనవరి 10, ప్రభాతవార్త

ప్రతి ఒక్కరూ తమ రక్త గ్రూపును తెలుసుకుంటే చికిత్స సమయంలో సులభమవుతుందని జూనియర్ బాలికల కళాశాల ప్రిన్సి పల్ సూర్యారావు పేర్కొన్నారు. జేబీవీఎస్ ది ఫ్రీజర్వెర సేవా సమితి ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి సందర్భంగా స్థానిక జూనియర్ బాలికల కళాశాలలో ప్రాజెక్టు ఔషధ సమ ర్పణలో భాగంగా రక్త గ్రూప్ నిర్ధారణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపకుడు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లైన అశోక్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ రక్త గ్రూపు తెలుసుకోవాలని సూచించారు. ఈ రక్త నిర్ధారణ కార్యక్రమంలో సహకారాన్ని అందించిన ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వారికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సంస్థ సభ్యులు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఆయేషా, సిరి చందన, ప్రవలిక, మునివర్ధన్, అశోక్, నారాయణ, సోయబ్, రెడ్ క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు.

## 5వ డివిజన్‌లో బాబూ ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ

కడప వైద్యవిభాగం, జనవరి 10, ప్రభాతవార్త



కడప నగరంలోని 5వ డివిజన్ అశోక్‌నగర్‌లో ఇన్‌ఛార్జి కొమ్మలపాటి సురేష్ ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. కడప నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి ఆర్. మాధవరెడ్డి, జనసేన ఇన్‌ఛార్జి సుంకర శ్రీనివాస్‌లు ఇంటింటికి వెళ్లి చంద్రబాబునాయుడు ప్రవేశపెట్టిన మేనిఫెస్టోను వివరించి కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో టీడీపీ నాయ కులు చక్రి, బండి సంపత్, వెంకటగిరి, విజయ్, జయశేఖర్, శివరాం, ఓబులేసు, శిలాస్, శివకొండారెడ్డి, రవి శంకర్‌రెడ్డి, జిలానీ బాషా, సుబ్బారెడ్డి, రామ కృష్ణ, జనసేన నాయకులు భరత్, చార్లెస్ పాల్గొన్నారు.

## పులివెందులలో సంతకాల సేకరణ

పులివెందుల రూరల్, జనవరి 10, ప్రభాతవార్త



భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ న్యాయ విగ్రహ ఏర్పాటు సంతకాల సేకరణ కార్యక్రమాన్ని బుధవారం నగరిగుట్ట, అంకాలమ్మ పేట సచివాలయం పరిధిలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లైస్ డైరెక్టరు హాల్ గంగాధర్‌రెడ్డి, జేసీఎస్ ఇన్‌ఛార్జిలు చంద్రమౌలి, కిషోర్, కౌన్సిలర్లు కొండలరావు, గుల్జార్, రజియా, మల్లి, ఖాదర్, నాయకులు నాగరాజు, సంపత్, వీరా, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మహిళల్లో ఆత్మగౌరవం పెంచేందుకే మహాశక్తి పథకం

బాబుషూరిటీ.. భవిష్యత్తుకు గ్యారెంటీలో మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవి

పులివెందుల, జనవరి 10, ప్రభాతవార్త



మహిళల్లో ఆత్మగౌరవం పెంచేందుకే మహాశక్తి పథకాన్ని తెదేపా అధినేత నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించారని పులివెందుల నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి, మాజీ ఎమ్మెల్సీ మారెడ్డి రవీంద్రనాథరెడ్డి (బీటెక్ రవి) అన్నారు. పులివెందులలోని పూలంగళ్ల సర్కిల్ నుండి పుల్లారెడ్డి ఆసుపత్రి మీదుగా కొత్తబస్టాండు వరకు పలు ప్రాంతాల్లో బుధవారం బాబు షూరిటీ.. భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో ఆయన పాల్గొని ఇంటింటికి వెళ్లి కర పత్రాలు పంపిణీ చేసి ప్రచారం చేశారు. టీడీపీ ఎన్నికల మేనిఫెస్టో గురించి వివ రించారు. వచ్చే ఎన్నికల్లో తెదేపా అభ్యర్థులకు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవి మాట్లాడుతూ తోపుడుబండ్లపై విక్రయాలు చేసుకునే చిరు వ్యాపారులు వాన, ఎండ, గాలులకు ఇబ్బందులు పడకుండా తెదేపా అధికారంలోకి వచ్చిన వెంటనే షెడ్లు ఏర్పాటు చేయిస్తామని తెలిపారు. వైకాపా ప్రభు త్వం అధికారంలోకి వచ్చి నాలుగున్నరేళ్లు గడిచినా ఏదో అభివృద్ధి చేస్తు న్నాము అని పదవి ముగిసే సమయంలో ఒక ప్రణాళిక లేకుండా రోడ్లు పగల గొట్టారన్నారు. కార్యక్రమంలో పట్టణ తెదేపా మాజీ అధ్యక్షుడు వెంకట రామిరెడ్డి, పట్టణ అధ్యక్షుడు కొరియర్ ప్రసాద్‌రెడ్డి, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్వార్ధ రాజకీయాల కోసం యువతను వాడుకోవద్దు

పులివెందుల రూరల్, జనవరి 10, ప్రభాతవార్త :



టీడీపీ నేతలు స్వార్థ రాజకీయాల కోసం యువతను వాడుకోవద్దని, ఊహ తెలిసినప్పటి నుండి వైఎస్ కుటుంబంపై అభిమానం చూపే ఓటు హక్కు కూడా లేని యువతను టీడీపీలోకి ఆహ్వానిస్తూ బలవంతపు కండువాలు కప్పడం మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవికి సరికాదు అని సివిల్ సప్లైస్ డైరెక్టరు హాల్ గంగాధర్‌రెడ్డి అన్నారు. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా వైఎస్ కుటుంబం పట్ల ఆప్యా యత, అభిమానం చూపుతున్న కుటుంబాలకు చెందిన పిల్లలను స్వార్థం కోసం వాడుకోవడం వారి కుటుంబాలలో చిచ్చుపెట్టడం సరికాదన్నారు. సినిమా టికెట్లు ఇస్తాం., క్రికెట్ కిట్లు ఇస్తాం అని చెప్పి దారిన పోతున్న వారిని బలవంతంగా టీడీపీ కండువాలు కప్పి పార్టీలో చేరారని ప్రచారం చేయడం తగదన్నారు. టీడీపీలో చేరిన కుళ్లాయప్ప, అజయ్‌కుమార్, సమద్, బాబ్‌జాన్, అబ్దుల్, హుసేన్‌కు సివిల్ సప్లైస్ డైరెక్టరు హాల్ గంగాధర్‌రెడ్డి, మార్కెట్ కమిటి ఛైర్మన్ చిన్నప్ప, జేసీఎస్ ఇన్‌చార్జి పార్నపల్లె కిషోర్ పార్టీ కండువాలు కప్పి వైఎస్ఆర్‌సీపీ లోకి ఆహ్వానించారు.

## చంద్రబాబుతోనే రైతు రాజ్యం సాధ్యం

చిన్నమండెం, జనవరి 10(ప్రభాతవార్త):



తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడుతోనే రైతు రాజ్యం సాధ్యమని రాయచోటి నియో జకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే రమేష్ కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని కలిబండ గ్రామ పంచాయతీ పరిధిలో బుధవారం తెలుగుదేశం పార్టీ శ్రేణులతో రాష్ట్ర భవిష్యత్తుకు చంద్రబాబు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్‌రెడ్డి మాట్లాడుతూ జగన్ పాలనలో యువకులే ప్రధాన బాధితులన్నారు. యువత ఉపాధికి రాష్ట్రంలో ఎలాంటి ప్రాజెక్టులు కానీ ఫ్యాక్టరీలు కానీ ఐటీ కంపెనీలు కానీ తీసుకురాలేదన్నారు. తాజాగా వచ్చిన సర్వే ప్రకారం పదేళ్లుగా ఉద్యోగం లేకుండా యువత రాష్ట్రంలో 24 శాతం ఉన్నారని తెలిపారు. చంద్రబాబు అధికారంలోకి రాగానే 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తారన్నారు. కోళ్లవాండ్లపల్లెలో రమేష్‌రెడ్డి ఇంటింటికీ వెళ్లి తెలుగుదేశం పార్టీని గెలిపించాలని ఓటర్లను కోరారు. ప్రజలతో మమేకమై వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. పొలిమేరపల్లె పర్యటనలో ప్రజా సమస్యల పరిష్కరించడంలో తాము ముందు ఉంటామని తెలిపారు. హరిజనవాడ ప్రజలు వచ్చే ఎన్నికలలో తెలుగుదేశం పార్టీకి ఓట్లు వేస్తామని రమేష్‌రెడ్డికి భరోసా కల్పించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు భారీగా పాల్గొన్నారు.

## నూతన రైస్‌మిల్ ప్రారంభించిన ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి

గాలివీడు, జనవరి 10(ప్రభాతవార్త):



మండల కేంద్రమైన గాలివీడులోని నూలివీడు రహదారి మార్గంలో నాగే శ్వరరావుచే అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఏర్పాటైన రైస్‌మిల్ ప్రారంభంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు. ప్రత్యేక పూజలు నిర్వ హించి మిల్లును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన సేవలందించి మన్ననలను పొందాలని ఆకాం క్షించారు. మండల కన్వీనర్ మిట్టపల్లి యదుభూషణ్‌రెడ్డి సీనియర్ నాయకులు ఎస్‌కె ఖాదర్‌మొహిద్దీన్, వైస్ ఎంపీపీ-2 శ్రీనివాసులు, బీసీ సెల్ నియోజకవర్గ కన్వీనర్ నాగరాజుయాదవ్, జిల్లా బీసీ సెల్ కార్యదర్శి పరశురామ్, వైకాపా నాయకులు వేణుగోపాల్, బ్రహ్మానందరెడ్డి, సుధాకర్‌రెడ్డి, వెంకటశివారెడ్డి, సుబ్బా రెడ్డి, వెంకటాద్రి, మధుసూధన్‌రెడ్డి, నరసారెడ్డి, గేట్‌నాయుడు, నాగభూషణ నాయుడు, వాటర్‌షెడ్ ఛైర్మన్ రమణారెడ్డి, జేసీఎస్ కన్వీనర్ వెంకటరెడ్డి పాల్గొన్నారు.

## మొక్కలు పీకేశారని ఫిర్యాదు

వీరబల్లి,జనవరి10,ప్రభాత వార్త :

మండలంలోని సానిపాయ గ్రామ పంచాయితీలోని జింక హరిజనవాడకు చెందని నారమ్మ, రామక్కకు చెందిన భూములలో మామిడి మెక్కలను దౌర్జన్యంగా కుందేటివారిపల్లెకు చెందిన కుందేటి పాపయ్య, బాలయ్య కలసి తొలగించారని బాధితులు వాపోయారు. కొన్ని సంవత్సరాలుగా తమ అనుభంలో భూమి ఉందని, అందులో మామిడి చెట్లు కూడా నాటడం జరిగిందని తెలిపారు. కాగా రెండు రోజుల క్రితం భూములలోని 75 మామిడి మెక్కలను తొలగించారని చెప్పారు. ఈ విషయమై మండల తాహశీల్దారుకు, కలెక్టర్‌కు ఫార్యాదు చేసినా పట్టించు కోలేదిని వారు వాపోయారు. తాము ఎంతో నిరుపేదలమని, చిల్లి గవ్వ కూడా లేని నిరుపేదలమని, కేవలం ఈ భూమి ఆధారంగా జీవిస్తున్నామని తెలిపారు. వారు ఇలా చాలా సార్లు తమపై దౌర్యన్యం చేస్తున్నారని, సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని తన అనుభవంలో ఉన్న భూమికి పట్టా ఇవ్వాలని అలాగే తొలగించిన మామిడి చోట్లకు న్యాయం చేయాలి వారు తెలిపారు.

## మద్యం విక్రయిస్తున్న వ్యక్తి అరెస్టు

సింహాద్రిపురం, జనవరి 10, ప్రభాతవార్త



సింహాద్రిపురం మండలంలోని బిదినంచెర్లలో మద్యం విక్రయిస్తున్న వ్యక్తిని అరెస్టు చేసి అతని వద్ద నుండి 10మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై రోషన్ తెలిపారు. తమకు అందిన సమాచారం మేరకు బుధవారం చట్ట పరమైన అనుమతి లేకుండా మద్యంబాటిళ్లను విక్రయిస్తున్న వ్యక్తిని పట్టుకుని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. మండలంలో ఎక్కడైనా అసాంఘిక కార్య క్రమాలు జరుగుతూ ఉంటే సమాచారం ఇవ్వాలని, అలాంటి వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

## రేణుమాకులపల్లెలో క్రికెట్ పోటీలు ప్రారంభం

తంబళ్లపల్లె, జనవరి 10, ప్రభాతవార్త:



తంబళ్లపల్లె మండలం రేణుమాకులపల్లె జడ్పీ హైస్కూలు మైదానంలో బుధవారం ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా క్రికెట్ పోటీలను ఎంపీడీవో సురేంద్రనాథ్ లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల స్థాయిలోని పలు క్రికెట్ క్రీడాకారులు హాజరయ్యారు. అదే సమయంలో కన్నెమడుగు హైస్కూలు ప్రాంగణంలో ఖోఖో, బ్యాడ్మింటన్, వాలీబాల్, కబడ్డీ మండల స్థాయి పోటీలను సర్పంచ్ శ్యామలమ్మ, ఎంపీటీసీ మహేష్‌లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో సురేంద్రనాథ్ మాట్లాడుతూ మండల స్థాయి పోటీలు అనంతరం నియోజకవర్గ స్థాయి పోటీలు జరుగుతాయయని అధికార యంత్రాంగంతో పాటు వ్యాయామ ఉపాధ్యాయులు, ప్రజా ప్రతినిధులు, సర్పంచులు, వాలంటీర్లు తమ సహకారం అందించాలని కోరారు. కార్యక్రమంలో ఎంఈవోలు త్యాగరాజు, నాగ సుబ్బరాయుడు, సర్పంచ్ అహ్మద్ అలీ, కార్యదర్శులు, సిబ్బంది, వాలంటీర్లు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## మల్లయ్య కొండ అభివృద్ధికి సహకారం అందిస్తాం

– ఫారెస్ట్ సబ్ డీఎఫ్ఓ శ్రీనివాసులు

తంబళ్లపల్లె, జనవరి 10, ప్రభాతవార్త:



తంబళ్లపల్లెకు సమీపంలోని మల్లయ్య కొండ అభివృద్ధికి అటవీ శాఖ ఆధ్వర్యంలో పూర్తి సహకారం అందిస్తామని ఫారెస్ట్ సబ్ డీఎఫ్ఓ శ్రీనివాసులు హామీ ఇచ్చారు. బుధవారం ఆయన మల్లయ్య కొండను సందర్శించి మహాశివునితో పాటు గౌరీ ఆలయం, వీరన్న దేవిలో ప్రత్యేక పూజలు అర్చనలు, అభిషేకాలు తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం మల్లయ్యకొండ అభివృద్ధిలో భాగంగా ఫారెస్ట్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పార్కులు, వ్యూపాయింట్లు, పర్యాటకులను ఆహ్లాదకర వాతావరణానికి పిల్లల పార్కులతో పాటు గెస్ట్‌హౌస్ నిర్మాణానికి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి సహకారంతో చేపడతామన్నారు. మల్లయ్యకొండలో చారిత్రాత్మక అభివృద్ధి చేపట్టారని ఎమ్మెల్యేని కొనియాడుతూ భవిష్యత్తులో మల్లయ్య కొండ రాష్ట్రంలోనే ప్రముఖ శైవ క్షేత్రంగా పర్యాటక కేంద్రంగా ఏర్పడడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ రేంజర్ మదన్‌మోహన్‌రెడ్డి, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ రెడ్డి ప్రసాద్, బీట్ ఆఫీసర్ రామరాజు, మల్లయ్యకొండ ఆలయ కమిటీ ఛైర్మన్ మల్‌రెడ్డి, అర్చకులు ఈశ్వరప్ప, మల్లికార్జున, శేఖర్, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ భవనానికి స్థలం కేటాయించండి

తంబళ్లపల్లె, జనవరి 10, ప్రభాతవార్త:



తంబళ్లపల్లె నియోజకవర్గ కేంద్రంలో డా.బాబాసాహెబ్ అంబేద్కర్ భవన నిర్మాణానికి స్థలం కేటాయించాలని ఎమ్మార్పీఎస్ నాయకులు తహసీల్దారు శ్రీనివాసులును కోరారు. బుధవారం ఎమ్మార్పీఎస్ నాయకులు వెంకటప్ప, వేట మల్లికార్జున, మారప్ప, బొజ్జప్ప ఆధ్వర్యంలో తహసీల్దారుకు వినతిపత్రం ఇచ్చి మండలంలో ఎస్సీ, ఎస్టీ మానిటరీ సమావేశాలు నిర్వహించాలని కోరారు. మండలంలో దళిత వాడలు, గిరిజన తండాలలో స్మశాన వాటికలు లేవని, అదే విధంగా పలు గ్రామాల్లో మౌలిక సదుపాయాలు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ మానిటరీ సమావేశాలు నిర్వహించి మండలంలోని అన్ని శాఖల అధికారులు హాజరయ్యేలా చూసి దళిత గిరిజనుల సమస్యలు పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. తహసీల్దారు వెంటనే స్పందించి త్వరలో ఎస్సీ, ఎస్టీ, మానిటరింగ్ మీటింగ్ నిర్వహించి మీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలను విజయవంతం చేయండి

– నగర పంచాయతీ కమిషనర్ మనోహర్, ఎంపీడీవో శంకరయ్య

బి.కొత్తకోట, జనవరి 10, ప్రభాతవార్త:



తంబళ్లపల్లె నియోజకవర్గ బి.కొత్తకోట మండలంలో బి.కొత్తకోట నగర పంచాయతీ కమిషనర్ మనోహర్ మరియు ఎంపీడీవో శంకరయ్యలు మండల స్థాయి ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలను లాంచనంగా ప్రారంభించారు. బుధవారంవ క్రీడా పోటీలను ప్రారంభించి అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆడుదాం ఆంధ్ర మండల స్థాయి క్రీడా పోటీలలో క్రికెట్, వాలీబాల్, కబడ్డీ, టెన్నీస్, ఖోఖో నిర్వహించడం జరుగుతుందని అందులో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను నియోజకవర్గ స్థాయి పోటీలకు పంపుతామన్నారు. మండల స్థాయి క్రీడల్లో క్రీడాకారులు తమ ప్రతిభను కనబరిచి నియోజకవర్గం అనంతరం జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి మంచి పేరు తీసుకురావాలని క్రీడాకారులను ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో నిర్వహణలో మున్సిపల్ ఏఈ రమాదేవి, అధికార యంత్రాంగం ప్రజా ప్రతినిధులు, సర్పంచులు, ఎంపీటీసీలు, వాలంటీర్లు, వ్యాయమ ఉపాధ్యాయులు పూర్తిస్థాయిలో సహకరించాలని కోరారు.

## బి.కొత్తకోటలో సామాజిక సమతా సంకల్ప కార్యక్రమం

బి.కొత్తకోట, జనవరి 10, ప్రభాతవార్త:



బి.కొత్తకోట మండలంలో సామాజిక సమతా సంకల్ప కార్యక్రమం అధికారులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజ్యాంగ నిర్మాత డా.బీఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూజలు నిర్వహించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో శంకరయ్య మాట్లాడుతూ డా.బీఆర్ అంబేద్కర్ దేశం కోసం చేసిన కృషిని వివరించి కొనియాడారు. నేటి భావితరం పౌరులు ఆయన అడుగు జాడల్లో నడవాలని సూచించారు. ఈనెల 29న విజయవాడ స్వరాజ్ మైదానంలో 135 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్నారని ఈ కార్యక్రమానికి ప్రతి సచివాలయం నుంచి ఐదు మంది వెళ్లడానికి సహకరిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాలల్లో అంబేద్కర్ జీవిత చరిత్ర, దేశం కోసం ఆయన చేసిన సేవలపై వ్యాసరచన పోటీలు, వకృత్వ పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారులు జూనియర్ కళాశాల సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

## కలికిరిలో మండల స్థాయి ఆడుదాం ఆంధ్ర పోటీలు విజయవంతం

కలికిరి, జనవరి 10, ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని నల్లారి అమర్‌నాథ్‌రెడ్డి ప్రభుత్వ హైస్కూలు ఆవరణంలో జరిగిన మండల స్థాయి ఆడుదాం ఆంధ్రా పోటీలు ఎంపీడీవో గంగయ్య ఆధ్వర్యంలో విజయవంతంగా జరిగాయి. ఈ పోటీలు రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ ఛైర్మన్ నల్లారి తిమ్మారెడ్డి, ఎంపీపీ నూర్‌జహాన్, జడ్పీటీసీ పద్మజా లోకవర్ధన్‌లు ప్రారంభించారు. ఈ పోటీలను ఎంపీడీవో టాస్ వేసి ప్రారంభించారు. పత్తేగడ, గుట్టపాలెం, మేడికుర్తి పంచాయతీలలో ఇటీవల జరిగిన క్రీడాకారులు మండల స్థాయిలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారుల నైపుణ్యాన్ని గుర్తించి వారిని జిల్లా, రాష్ట్ర స్థాయిలో ఆడేందుకు ప్రోత్సహించేందుకే రాష్ట్ర ప్రభుత్వం ఆడుదాం ఆంధ్ర నిర్వహించారన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు గోపి, రెడ్డిప్రసాద్, హిమబిందు, మయూరి, గాయత్రి, పీఈటీ ఆర్ముగం, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## పల్లఓలు పంచాయతీలో కిశోర్‌కుమార్‌రెడ్డి పర్యటన

కలికిరి, జనవరి 10, ప్రభాతవార్త:



మండలంలోని పల్లఓలు పంచాయతీలో బుధవారం పీలేరు నియోజకవర్గం తెదేపా ఇన్‌ఛార్జి నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా పంచాయతీలోని గడి, తూర్పుపల్లె, పల్లవోలు కస్పా ద్వారకాపురం, పడమటపల్లె గ్రామాల్లో బాబూ స్యూరిటీ–భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి తెదేపా ప్రభుత్వం అమలు చేయనున్న పథకాల గురించి ప్రజలకు కరపత్రాలు పంపిణీ చేశారు. రాష్ట్రంలో ప్రతి ఒక్కరికి అన్ని వర్గాల వారికి సంక్షేమ పథకాలు అందాలాన్నా, యువతకు ఉద్యోగాలు రావాలన్నా సీఎంగా చంద్రబాబునాయుడును గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ముస్లిం మైనార్టీలకు మేలు చేసిన ఘనత చంద్రబాబునాయుడుదే అన్నారు. రైతుల సంక్షేమం కోసం ఎస్సీ, ఎస్టీ, బీసీల అభివృద్ధి కోసం తెదేపా అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తే వాటినన్నిటిని ప్రస్తుత సీఎం జగన్‌మోహన్‌రెడ్డి రద్దు చేసి అన్ని వర్గాల వారిని మోసం చేశాడన్నారు. అన్ని వర్గాలకు మంచి జరగాలంటే రాష్ట్రంలో అభివృద్ధి పథంలో నడవాలన్నా జరగనున్న ఎన్నికల్లో తెదేపాను గెలిపించాలని కిశోర్‌కుమార్‌రెడ్డి ఓటర్లను అభ్యర్థించారు. పల్లఓలు పంచాయతీకి విచ్చేసిన కిశోర్‌కుమార్‌రెడ్డికి పల్లఓలు పంచాయతీ మాజీ సర్పంచ్ సాబుద్దీన్ ఆధ్వర్యంలో ఘన స్వాగతం లభించింది. ఈ కార్యక్రమంలో రాజంపేట పార్లమెంటు జిల్లా టీడీపీ ఉపాధ్యక్షుడు వాసనూరి చంద్రశేఖర్, టీడీపీ నాయకులు ఇస్మాయిల్, ఖాసీం, ప్రతాప్‌రెడ్డి, గయాజుద్దీన్, జిన్నా, మనోహర్, వెంకటరమణ, కలికిరి మండలం టీడీపీ అధ్యక్షులు నిజాముద్దీన్, సీనియర్ నాయకులు సహదేవరెడ్డి, చీకటిపల్లె మాజీ సర్పంచ్ సుధాకర్‌రెడ్డి, గుట్టపాలెం కంభం వెంకటరమణారెడ్డి, విజయ్‌కుమార్‌రెడ్డి, ఎం.ఆనంద్‌రెడ్డి, సర్పంచ్‌లు సైఫుల్లా, ఎ.రెడ్డిరామ్, మహల్ టీడీపీ యువ నాయకులు అరుణ్‌కుమార్, గుండ్లూరు పంచాయతీ నాయకులు హరి, పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాజంపేటకు ఎంపి అభివృద్ధి చేసింది శూన్యం

బిజెపి రాష్ట్ర సెక్రటరీ రమేష్‌నాయుడు

మదనపల్లె, జనవరి 10 ప్రభాతవార్త:



రాజంపేట నియోజకవర్గానికి రెండుసార్లు ఎంపిగా ఎన్నికైన పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి ప్రజలకు అభివృద్ధి చేసింది శూన్యమని బిజెపి రాష్ట్ర సెక్రటరీ నాబోతు రమేష్‌నాయుడు తెలిపారు. బుధవారం పట్టణంలోని బిజెపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని చూసి కాదు మమ్మలను చూసి ఓట్లు వేయాలని నేతలు ఓటర్లను బ్రతిమాలే పరిస్థితి నెలకొందన్నారు. కేంద్రంలో పెట్రోల్, డీజల్ ధరలు తగ్గించినా రాష్ట్రంలో ముఖ్యమంత్రి తగ్గించలేదన్నారు. వైకాపా ప్రభుత్వంతో ప్రజలు విసుగుపోయారన్నారు. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపి మిథున్‌రెడ్డి అభివృద్ధిని పూర్తిగా విస్మరించారన్నారు. వారి పిఎల్ఆర్ కంపెనీ వ్యాపార లావాదేవీలకే పరిమితం అయ్యారని ఎద్దేవా చేశారు. వచ్చే ఎన్నికల్లో వైకాపా ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలన్నారు. ఈకార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల క్రిష్ణమూర్తి, జేకె.వర్మా, భగవాన్‌లు పాల్గొన్నారు.

## బి.కొత్తకోటలో బాబుష్యూరిటి భవిష్యత్తు గ్యారింటి

పెద్దతిప్పసముద్రం, జనవరి 10 ప్రభాతవార్త :

తంబళ్లపల్లె నియోజకవర్గం బి.కొత్తకోట మండలంలో బిసికాలనీలో బాబుష్యూరిటి, భవిష్యత్తు గ్యారింటి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం మాజీ ఎమ్మెల్యే శంకర్‌యాదవ్ ఆదేశాల మేరకుబాబు షూరిటి, భవిష్యత్తు గ్యారింటిని ప్రతి గ్రామంలోనూ నిర్వమించారు. క్లస్టర్ ఇన్‌చార్జ్ కనకంటి ప్రసాద్ ఆధ్వర్యంలో బూత్‌కన్వీనర్లు రాజా చౌకాన, కుక్కల ప్రసాద్‌లు నిర్వహించారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే అమలుచేసే పథకాలు గురించి వివరించారు. ఈకార్యక్రమంలో మగ్గాల శివ, శ్రీనాథ్‌నాయుడు, మహేష్‌నాయుడు, జనసేన పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## సామాజిక సంకల్పం కార్యక్రమం ప్రారంభం

పెద్దతిప్పసముద్రం, జనవరి 10 ప్రభాతవార్త :



బి.కొత్తకోట నగర పంచాయతీలోని సచివాలయ పరిధిలో సామాజిక సమతా సంకల్పం కార్యక్రమాన్ని నగరపంచాయితీకమీషనర్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగర పంచాయతీలోని ప్రజలను, ప్రజాప్రతినిధులు, ఎస్‌సి నాయకులను ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారిచేత సంతకాల సేకరణ నిర్వహించారు. ఈనెల 19న అంబేద్కర్ విగ్రహావిష్కరణకు సచివాలయం నుంచి ఐదుమందిని విజయవాడకు పంపడం జరుగుతుందని తెలిపారు. సామాజిక న్యాయం అవగాహన కార్యక్రమాన్ని ఎస్‌సి కాలనీలో చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాలంటీర్లు పాల్గొన్నారు.

## కోడిపందేలు నిర్వహిస్తే క్రిమినల్ కేసులు

– ఎస్సై ఎస్‌కే రహీముల్లా

కలికిరి, జనవరి 10, ప్రభాతవార్త:



సంక్రాంతి పండగ సందర్భంగా గ్రామాల్లో ఎక్కడైనా కోడిపందేలు, జూదం నిర్వహిస్తే వారిపై క్రిమినల్ చర్యలు తప్పవని కలికిరి ఎస్సై ఎస్‌కే రహీముల్లా హెచ్చరించారు. బుధవారం ఎస్సై విలేకరులతో మాట్లాడుతూ సంక్రాంతి పండగను ప్రతి ఒక్కరూ సంతోషంగా జరుపుకోవాలన్నారు. గ్రామాల్లో ఆటల పోటీలు, ముగ్గుల పోటీలు లాంటి కార్యక్రమాలు నిర్వహించి తమ బంధుమిత్రులతో సంతోషంగా జరుపుకోవాలన్నారు. కోడిపందేలు, జూదం తదితర సాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. గ్రామాల్లో ఎక్కడైనా అసాంఘిక కార్యక్రమాలు జరిగినటుల్లు తెలిస్తే ప్రజలు పోలీసులకు సమాచారం అందించాలని వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. ఎక్కడైనా కోడిపందేలు నిర్వహిస్తే 9440796746 నంబరుకు సమాచారం అందించాలని ఎస్సై కోరారు. ఇప్పటికే తమ సిబ్బందితో గ్రామాల్లో కోడిపందేలపై ప్రత్యేక నిఘా ఉంచినట్లు ఎస్సై తెలిపారు.

## మట్లివారిపల్లె అంగళ్ళు జట్ల ప్రతిభ

కురబలకోట, జనవరి 10 ప్రభాతవార్త :



ఆడుదాం ఆంధ్రా మండల స్థాయి పోటీలలో మట్లివారిపల్లె, అంగళ్ళు జట్లు ప్రతిభ కనపరచాయని ఎంపిడిఓ దిలీఫ్‌కుమార్ తెలిపారు. మండలంలో వారం రోజులుగా నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్రా పోటీల్లో మండలం లెవల్స్‌లో జరిగిన పోటీలలో కబాడి విజేతగా మట్లివారిపల్లె జట్టు, వాలీబాల్ విజేతగా అంగళ్ళు జుట్లు విజయం సాధించగా ఈ జట్లు నియోజకవర్గ స్థాయిలో జరిగే పోటీలకు అర్హత సాధించినట్లు ఆయన తెలిపారు.

## ఏనుగు ఆకారంలో తీలుచెట్టు

రామసముద్రం, జనవరి 10 ప్రభాతవార్త :



ఏనుగు ఆకారంలో ఓ తీలుచెట్టు ఆకట్టుకొంటోంది. మదనపల్లె–రామసముద్రం మార్గంలో ఈ చెట్టు ఉంది. కానుకచెట్టుకు తీలుచెట్టు అల్లుకోవడంతో ఏనుగు ఆకారంలా కనిపిస్తొంది. తొండం, శరీరభాగాలు, ఏత్తును బట్టి చూస్తే అచ్చం ఏనుగు నిలుచుకొన్నట్లుగా ఉంది. ఈ పొద ఆ మార్గంలో ప్రయాణించేవారి అందరిని ఆకట్టుకొంది.

## తమలపాకు పంట సిరుల పంట

రామసముద్రం, జనవరి 10 ప్రభాతవార్త :



హిందూ ఆచార వ్యవహారాలు సాంప్రదాయాలు ఎన్నో ఉన్నా తరతరాలుగా తరగనిది తాంబూలం, పెళ్ళిళ్లు, పేరంట్ల ముచ్చట్లు, శుభకార్యాలు జరగాలంటే తాంబూలం ప్రాముఖ్యత ఎంతగానో ఉంది. ఇంతగా ఆదరణ పొందిన తాంబూలంలో తమలపాకు ముఖ్యమైనది. తమలపాకు పంట సాగుకు నీరు నిలవని ఇసుక బంద్రు మట్టినేలలు ఉండాలని రైతులు అంటునా న్నరు. మొక్కలు నాటడానికి ముందుగా గుంతలు తీసి ఈ గుంతలు సేంద్రీయ ఎరువు, ఇసుక, ఒంద్రు మట్టి మిశ్రమాన్ని గుంతలలో నింపాలి. మొక్కలు పెరిగి అల్లుకోవడానికి నువుగా పొదువు పెరిగే మొక్కలను ఆకు మొక్కల పక్కన నాటుకోవాలని రైతులు అంటున్నారు. మండలంలోని పైగడ్డ, బునసాని కురప్పల్లె, కురిజల, గుట్టపల్లె గ్రామాల్లో సుమారు 5ఎకరాలలో ఈ పంటను సాగు చేస్తున్నారు. ఒక్కసారి నాటిన మొక్కలకు ప్రతి ఏటా మంచి పోషకాలు అందిస్తూ సుమారు వందేళ్ళ వరకు దిగుబడి అందిస్తుందని రైతులు చెబుతున్నారు. ఎకరా ఆకుతోట సాగుకు సుమారుగా రూ.60వేలు ఖర్చు అవుతుందని ఆకు దిగుబడిని బట్టి ఎకరాకు ఒక కోతకు ఐదువందల కట్టల నుంచి ఆరు వందల కట్టల వరకు వస్తాయన్నారు. సుమారు ఎనిమిది నుండి పది రోజులకు ఒక కోత వస్తుంది. ప్రస్తుతం ఒక కట్ట ఆకులు యాబై నుంచి అరవై రుపాయలు అమ్ముతోందన్నారు. ఫిబ్రవరి నుంచి మే వరకు వేసవికాలంలో ఆకు దిగుబడి తగ్గి రేట్లు పెరిగి ఒక్క కట్ట ఆకులు నూరునుండి నూటయాబై వరకు అమ్ముతుంటారని రైతులు తెలిపారు. ధరలు నిలకడగాలేని కూరగాయలు, పుప్పు దినెసలు, ఇతర పంటల కంటే ఆకుతోట సాగు ఆధాయాన్ని ఇస్తున్నాయని రైతులు ఈ పంటపై మక్కువ చూపుతున్నారు. అంతేకాకుండా ఆకులు అమ్ముకోవడానికి చుట్టుపక్కల గ్రామాలలో జరిగే వారపు సంతలు అనువుగా ఉండడంతో రవాణా ఖర్చులు తగ్గి ఆదాయం పెరగడం ఆకుతోట సాగుకు మరొక కారణం అని రైతులు అంటున్నారు. అంతేకాక ఆకుతోటలకు ఏ విధమైన మందులుగాని, రసాయన ఎరువులు గాని పడకపోవడంతో ఖర్చులు తగ్గుతాయని రైతులు చెబుతున్నారు. ఆకులను పవిత్రంగా భావిస్తూ ఎవరుగాని పాదరక్షలు వేసుకొని ఆకుతోటలోకి వెళ్ళడానికి ఇష్టపడరు. ఏది ఏమైనప్పటికి ఆకుతోటలు లాభదాయకంగా ఉండడంతో తమలపాకుతోటలు సిరులు పంటగా భావిస్తున్నారు.

## జోరుగా చెరుకు గడల అమ్మకాలు

క్రిష్ణగిరి నుండి మదనపల్లెకు దిగుమతి

మదనపల్లెటౌన్, జనవరి 10 ప్రభాతవార్త :



తమిళనాడు రాష్ట్రం కృష్ణగిరి నుండి మదనపల్లెకు హైబ్రీడ్ రకానికి చెందిన చెరుకును ఇక్కడి వ్యాపారులు అక్కడికి వెళ్ళి తీసుకొచ్చి అమ్ముతున్నారు. ఏపుగా పెరిగిఉన్న నలుపురంగులో ఉన్న ఈ చెరుకును మదనపల్లె పట్టణంలో వ్యాపారులు విరివిగా అమ్ముతున్నారు. ఒకొక్క చెరుకు గడను రూ.60నుంచి 80ల వరకు అమ్ముతున్నారు. వారపుసంత, ప్రధాన కూడలి, కాలనీల్లో తోపుడుబండ్లపై ఉంచుకొని అమ్ముతున్నారు. ఏపుగా ఉన్నచెరుకుగడిని తినేందుకు వీలుగా కొడవలితో పిప్పిని జువిరి కొనుగోలుదారులకు అందజేస్తున్నారు. వీటిని కొనే ఒదుకు పట్టణ ప్రజలు ఎగపడుతున్నారు. ఈచెరుకు రుచిగా కూడా ఉంటుంది. చిన్నపిల్లలు ఎక్కువుగా తినేందుకు ఇష్టపడుతున్నారు. నాటిరకం చెరుకులు సాగుచేయడం తక్కువ కావడంతో హైబ్రీడ్ రకం చెరుకే ఎక్కువుగా అమ్మకాలు జరుపుతున్నారు.

## ఈవిఎంలపై అవగాహన

కురబలకోట, జనవరి 10 ప్రభాతవార్త :



ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్లపై బుధవారం కురబలకోట హైస్కూల్‌లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రానున్న ఎన్నికల్లో ఈ మిషన్‌ల ద్వారా ఓటర్లు ఓటుహక్కును ఏ విధంగా వినియోగించుకోవాలో సెక్టోరియా అధికారి ద్వారకనాథ్ ప్రజలకు అవగాహన కల్పించారు. 214, 21న5, 21నన6, 217 బూతుల పరిధిలోని ఈ మిషన్ పనిచేసే విధానాన్ని అక్కడి ప్రజలకు అవగాహన కల్పించి సందేహాలను తీర్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి దస్తగిరిసాబ్, సర్పంచ్ నాగరత్న, సచివాలయ సిబ్బంది, పాల్గొన్నారు.

## శాంతిభద్రతలకు కృషి : ఎస్ఐ

కురబలకోట, జనవరి 10 ప్రభాతవార్త :



మండలంలో శాంతిభద్రతలకు కృసి చేస్తానని నూతన ఎస్ఐ మల్లికార్జున అన్నారు. బుధవారం ఆయన ముదివేడు ఎస్ఐగా బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేస్తున్న మెబీన్‌తాజ్ రాయచోటి అర్బన్‌కు బదిలీకాగా ఈ నియామకం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ సంక్రాంత్రిని పురష్కరించుకొని ప్రజలు సుఖసంతోషాలతో పండుగను నిర్వహించుకోవాలని అన్నారు. కోడిపందాలు, జూదాలు నిర్వహిస్తే కఠినమైన చర్యలు తీసుకొంటామని అన్నారు.

## జపాన్ యూనివర్శిటికి ఇంటర్నషిప్‌కు విద్యార్థులు

కురబలకోట, జనవరి 10 ప్రభాతవార్త :



జపాన్‌లోని ఐవాటి ప్రీపెక్ట్యువల్ యూనివర్శిటికు మిట్స్ విద్యార్థులు ఇంటర్నషిప్‌కు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి,యువరాజ్ తెలిపారు. కంప్యూటర్ అండ్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ సైబర్ సెక్యూరిటి విభాగం చివరి సంవత్సరం చదువుతున్న తహశీన్, మోక్షితారెడ్డి, చైతన్యలు ఈ ఇంటర్నషిప్‌లకు జపాన్‌కు వెళ్లా రని ఆయన తెలిపారు. మూడు నెలలు పాటు అక్కడన అర్థిఫిషియల్ ఇంటర్నషి ప్‌పై పరిశోధనలు నిర్వహిస్తారని ఆయన తెలిపారు. ఈ విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ ఎన్.విజయభాస్కర్‌చౌదరి, ఈడి కీర్తినాదేళ్ళ, ప్రిన్సిపాల్ ఇంటర్‌నేషనల్ డీన్ డాక్టర్ శ్రీమంతుబసు, విజయలక్ష్మిలను అభినందించారు.

## నిబంధనలు ప్రకారం బిల్లులు చెల్లింపు

కేవి.పల్లె, జనవరి 10 ప్రభాతవార్త:

ఉపాధిహామీ పథకంలో నిబందనలు ప్రకారం బిల్లులు చెల్లించాలని ఉపాధి పీడీ మద్దిలేటి అన్నారు. బుధవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయ ఆవరణంలో ఉపాధిహామీ బహిరంగ సభ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పనులకు కొలతలను బట్టి బిల్లులు చెల్లించాలన్నారు ఈసందర్భంగా సామాజిక తనిఖీ సిబ్బంది గత పది రోజులుగా నిర్వహిం చిన తనిఖీ వివరాలను చదివి వినిపించారు. ఈఉపాధి తనిఖీలో రూ.1,43, 660లు అవినీతి జరిగినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ గజ్జల శ్రుతి శీనురెడ్డి, ఎంపీపీ ఈశ్వరమ్మ ఉపాధి ఏపీడీ నందకుమార్‌రెడ్డి, ఎంపీడీఓ ఉపేం ద్రరెడ్డి, ఏపీఓ నాగరాజ, ఎస్సార్పీ చంద్రమోహన్ ఉపాధి సిబ్బంది తెలిపారు.

## యువత క్రీడల్లో రాణించాలి

వీరబల్లి, జనవరి10, ప్రభాత వార్త :

యువత చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని రాజంపేట పార్లమెంట్ అధ్యక్షుడు చమర్తి జగన్ మోహన్ రాజు పేర్కొన్నారు. బుధవారం ఆయన మండలంలోని సానిపాయ గ్రామ పంచాయితీలోని సానిపాయలో సంక్రాంతి సంబరాలలో బాగంగా తెలుగుదేశం పార్టీ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నమెంట్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతకి క్రీడల్లో మానసిక ఉల్లాసం పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు భానుగోపాల్ రాజు, సర్పంచ్ నాగార్జునాచారి, మాజీ సర్పంచ్ వెంకటరమణ, బిసి నాయకులు జయరాం యాదవ్, మైనార్టీ నాయకులు కలేశ, చలపతి నాయుడు, మహిళా అధ్యక్షురాలు నాగసుబ్బమ్మ, భాస్కర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## 20 తులాలు బంగారు అపహరణ

దువ్వూరు, జనవరి 10, ప్రభాతవార్త:

మండల కేంద్రమైన దువ్వూరులో ఓ మహిళ వద్ద 20 తులాల బంగారు ఆభరణాలు అపహరణకు గురైనట్లు ఎస్సై శ్రీనివాసులు తెలిపారు. ఎర్రబల్లె గ్రామానికి చెందిన రజిత అనే మహిళను కర్నూలులోని బంధువులకు ఇచ్చి వివాహం చేశారు. ఆమె బంధువుల పెళ్లి ఇటీవల ఉండగా మంగళవారం కర్నూలు నుంచి బయలుదేరి దువ్వూరులో బస్సు దిగింది. అనంతరం ఎర్రబల్లెకు వెళ్లేందుకు నిలబడి గుర్తుతెలియని ఆటో వారు ఎర్రబల్లెకు వెళ్తుందని చెప్పి తీసుకెళ్లారు. ఎర్రబల్లె బంధువుల వద్ద దించి వెళ్లారు. అనంతరం ఇంట్లోకి వెళ్లి సంచిలో ఆభరణాలు చూసుకోగా లేకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. ఎస్సై మాట్లాడుతూ గుర్తు తెలియని వారితో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## నూతనంగా వీరభద్రస్వామి గుడి ప్రారంభోత్సవం

నిమ్మనపల్లె, జనవరి 10 ప్రభాతవార్త :



మండలంలోని రామకోటి వారిపల్లె పంచాయితీలో గుర్రావారిపల్లె, ఎంపికోట మధ్యలో నూతనంగా వీరభద్రస్వామి గుడి నిర్మించి ప్రత్యేక పూజలు అనంతరం బుధవారం ఉత్సవాలు జరిపారు. ఈకార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే దొమ్మలపాటి రమేష్ పాల్గొని వీరభద్రస్వామి మండల వాసులను కాపాడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు రమణ, సుధాకర్‌రావు, రెడ్డప్పరెడ్డి పాల్గొన్నారు.

## నాటుసారా విక్రయిస్తున్న వ్యక్తి అరెస్టు

నిమ్మనపల్లె, జనవరి 10 ప్రభాతవార్త:

మండలంలోని కొండయ్యగారిపల్లె గ్రామ సమీపంలో నాటుసారా విక్రయిస్తున్న రవిని అదుపులోకి తీసుకొన్నట్లు ఎస్ఐ రామక్రిష్ణ తెలిపారు. ఇతనితో పాటు 20లీటర్ల సారాను సీజ్‌చేసుకొని కేసు నమోదు చేశామన్నారు.

## ఇంటింటికి రాముని అక్షింతలు

ములకలచెరువు, జనవరి 10 ప్రభాతవార్త :



అయోధ్యలో నూతనంగా నిర్మించిన శ్రీరామ మందిరం ప్రతిష్ట ఉత్సవాలు ఈనెల 22న నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో మండలంలోని శ్రీరామ మందిర ప్రతిష్ట ఉత్సవాలు కమిటీ సభ్యులు బుధవారం ఇంటింటికి వెళ్ళి శ్రీరాముని ఫోటో, అక్షింతలు అందజేశారు. ప్రతి ఇంటా ఈనెల 22న ఇంటిముదు 5 దీపాలు వెలిగించి రామ కీర్తనలు ఆలపించాలని తెలిపారు. కార్యక్రమంలో రామచంద్ర, శ్రీనివాసులురెడ్డి, రెడ్డప్పరెడ్డి, వెంకటరమణ, వేణుగోపాల్‌రెడ్డి, రమాదేవి, హేమవతి, భజన బృందాలు పాల్గొన్నారు.

## 10మంది కోడిపందెగాళ్ళు అరెస్టు

ములకలచెరువు, జనవరి 10 ప్రభాతవార్త :



ములకలచెరువు మండలంలోని కాలవపల్లె పంచాయితీ బుద్దలవారిపల్లె సమీపంలో బుధవారం కోడిపందెం ఆడుతున్నట్లు సమాచారం అందడంతో ఎస్ఐ గాయత్రి తన సిబ్బందితో దాడులు నిర్వహించి 10మందిని అరెస్టు చేసిన వారి వద్ద నుంచి రూ.13100లు నగదు, రెండు కోడిపుంజులను స్వాధీనం చేసుకొన్నట్లు ఎస్ఐ గాయత్రి తెలిపారు. దాడిలో హెడ్‌కానిస్టేబుల్ మనోహర్, సిబ్బంది, మహేంద్రకుమార్, సుబ్బు, వెంకి, హరి, సిరాజ్, నాగిన్, చిరంజీవి, అమరేష్‌లు పాల్గొన్నారు.

## కాపు సంక్షేమ సేవ సంఘం బలిజల ఆత్మీయ సమావేశం

పీలేరు, జనవరి 10 ప్రభాతవార్తః

గూడరేవుపల్లె మార్గంలోని మొరవ వడ్డిపల్లెలోని ఎస్‌వీఆర్ కళ్యాణమండపంలో కాపు సంక్షేమ సేన సంఘం బలిజల ఆత్మీయ సమావేశం జరుగనున్నట్లు పీలేరు నియోజకవర్గ కాపు సంక్షేమ సేన అధ్యక్షులు మోకాటి సుబ్బయ్య తెలిపారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాపు సంక్షేమ సేన రాష్ట్ర గౌరవ సలహాదారులు, రాయలసీమ జిల్లాల కోఆర్డినేటర్ శ్రీనివాసులు అలియాస్ స్వాములు రానున్నారన్నారు, ఈసమావేశానికి కాపు సంక్షేమ కులాల వారు తప్పక హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.

## ఆడుదాం ఆంధ్రా మండల స్థాయి ఆటలు ప్రారంభం



పీలేరు, జనవరి 10 ప్రభాతవార్తః

స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో ఆడుదాం ఆంధ్రా మండల స్థాయి క్రీడాపోటీలను సీఐ మోహన్‌రెడ్డి , ఎంపీడీఓ డాక్టర్ మురళీమోహన్‌రెడ్డి ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆడుదాం ఆంధ్రా కార్యక్రమం ద్వారా గ్రామీణ ప్రాంత క్రీడాకారులు తమ క్రీడాస్ఫూర్తి పెంపొందించుకోవచ్చునని తెలిపారు. ఈకార్యక్రమంలో క్రికెట్ , కోకో, కబడ్డీ, వాలీబాల్, బ్యాడ్మింటన్ పోటీలు ఉంటాయని ఈఆటలు నాలుగురోజులు పాటు జరుగుతాయని మొదటిరోజు 42 ఆటల పోటీలు పూర్తైయ్యాయన్నారు. ఈకార్యక్రమంలో ఎంఈఓ లోకేశ్వరరెడ్డి, కోచ్‌లు క్రీడాకారులు పాల్గొన్నారు.

## బాబుష్యూరిటి, భవిష్యత్తుకు గ్యారింటి



నిమ్మనపల్లె, జనవరి 10 ప్రభాతవార్త:

నిమ్మనపల్లె మండలం అగ్రహారం గ్రామ పంచాయితీలో బుధవారం బాబుష్యూరిటి భవిష్యత్తు గ్యారింటి పేరుతో భవిష్యత్తులోనే ఊరూరా ఇంటింటి మదనపల్లె టిడిపి ఇన్‌చార్జ్ దొమ్మలపాటి రమేష్ అధ్యక్షతన టిడిపి నాయకులు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజావ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించారు. ఒక్క చాన్స్ పేరుతో అధికారంలోకి వచ్చిన జగన్ ప్రజల్లో విస్మనీయత కోల్పోయారని తెలిపారు. కేవలం స్వార్థ రాజకీయాల కోసం తప్పా ప్రజలకు సేవ చేయాలన్న ఉద్దేశం జగన్‌కు లేదన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి రెడ్డప్పరెడ్డి, అంగజాల మల్లికార్జున యాదవ్, మాజీ జడ్పిటిసి వసంత మునిరత్నం, నాయకులు సుధాకర్‌రావు, సర్పంచ్ మల్లప్ప, బిసి నాయకులు లక్ష్మన్న, రామచంద్ర, చినబాబు విజయ్, శంకర, టిడిపి అభిమానులు పాల్గొన్నారు.

## ప్రతి ఉద్యోగికి బదిలీ తప్పనిసరి

**లక్కిరెడ్డిపల్లె, జనవరి 10, ప్రభాతవార్త:**

ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి బదిలీ తప్పనిసరిగా ఉంటుందని రాయచోటి డీఎస్పీ మహబూబ్ బాషా పేర్కొన్నారు. లక్కిరెడ్డిపల్లె సర్కిల్ నుంచి సీఐ వరప్రసాద్, రామాపురం ఎస్సై కొండారెడ్డి, లక్కిరెడ్డిపల్లె ఎస్సై మల్లికార్జునరెడ్డి, గాలివీడు ఎస్సై శివకుమార్‌లు బదిలీ సందర్భంగా బుధవారం వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డీఎస్పీ విచ్చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ లక్కిరెడ్డిపల్లె సర్కిల్ పరిధిలో తక్కువ సమయంలో పని చేసి మంచి మన్ననలు పొందారని వారి సేవలను కొనియాడారు. ప్రతి గ్రామంలో పోలీసు గ్రామసభలు ఏర్పాటు చేసి ఎన్నికలు ప్రశాంతంగా జరుపుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.కార్యక్రమంలో సీఐలు గంగనాథ బాబు, రామకృష్ణారెడ్డి, తులసీరాం, సుధాకర్‌రెడ్డి, మహబూబ్‌బాషా, లక్కిరెడ్డిపల్లెఎస్సై విష్ణువర్ధన్, హెడ్‌కానిస్టేబుల్ రాంప్రసాద్‌యాదవ్,సిబ్బంది పాల్గొన్నారు.

## మండల స్థాయిలో ఆడుదాం ఆంధ్ర

**దువ్వూరు, జనవరి 10, ప్రభాతవార్త:**



మండల పరిధిలోని ఆరు జిల్లా పరిషత్ హైస్కూళ్లలో బుధవారం ఆడుదాం ఆంధ్రలో భాగంగా వివిధ ఆటల పోటీలు నిర్వహించారు. ముందుగా సచివాయాల ద్వారా జరిగిన ఆటల పోటీలలో గెలుపొందిన వారికి మండల స్థాయికి ఎంపిక చేశారు. వారు చింతకుంట, దువ్వూరు, చల్లబసాయపల్లె తదితర జిల్లా పరిషత్ హైస్కూల్లలో పోటీలు నిర్వహించారు. క్రికెట్, కబడ్డీ, వాలీబాల్, బ్యాడ్మింటన్ తదితర పోఈలు 3 రోజుల పాటు జరఉగుతాయని ఎంపీడీవో జగదీశ్వర్‌రెడ్డి తెలిపారు. చింతకుంటలో మండల స్థాయి పోటీలు ఎంపీడీవో ప్రారంభించారు. క్రీడల్లో గెలుపోటములు సహజమని వాటిని సమానంగా స్వీకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వీరారెడ్డి, ఎంపీటీసీ బాషా పాల్గొన్నారు.

## శిల్పారామంలో 13 నుంచి 16 వరకు సంక్రాంతి సంబరాలు

**కడప కార్పొరేషన్, జనవరి 10, ప్రభాతవార్త:**



సంక్రాంతి పండగను పురస్కరించుకొని ఈనెల 13 నుంచి 16 వరకు నాలుగు రోజుల పాటు సంక్రాంతి సంబరాలు శిల్పారామంలో నిర్వహిస్తున్నట్లు శిల్పారామం పరిపాలనాధికారి శివప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం కడప స్టేట్ గెస్ట్ హౌస్‌లో పత్రికల సమావేశంలో ఆయన మాట్లాడుతూ శిల్పారామంలో సంక్రాంతి పండగకు పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 13వ తేదీ శనివారం ఉదయం 10 నుంచి 11 వరకు మహిళలకు రంగవల్లి పోటీలు నిర్వహిస్తున్నామని చెప్పారు. 14వ తేదీ ఆదివారం గాలిపటాల పోటీలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. 15వతేదీ సోమవారం సాంప్రదాయ వస్త్రాభరణ పోటీలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ముగ్గుల పోటీల ప్రథమ బహుమతి రూ.5016, ద్వితీయ రూ.3016, తృతీయ రూ.2016 అందిస్తామన్నారు.కార్యక్రమంలో నిస్సా మూవీ పద్మాకర్,అధికారులు పాల్గొన్నారు.

## ఆడుదాం ఆంధ్రా క్రీడలు

**రైల్వేకోడూరు రూరల్, జనవరి 10 ప్రభాతవార్త**



రైల్వేకోడూరు మండలంలోని కె.బుడుగుంటపల్లె పంచాయతి పరిధిలోని ప్రధాన హైస్కూల్ ఆవరణంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని వైభవంగా ఎంపిడిఓ జాషువా, స్థానిక సర్పంచ్ దార్ల చంద్రశేఖర్, ఉర్లగట్టుపోడు సర్పంచ్ గోపిలు ప్రా రంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పూర్తిస్థాయిలో క్రీడాకారులను ప్రోత్సహించే దిశగా వారికి ఏర్పాట్లను చక్కగా రూపొందించారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన ఆడుదాం ఆంధ్రా ద్వారా ఎంతోమంది క్రీడాకారులను విజయవంతంగా ఉన్నతస్థాయికి పంపించే విధంగా ఈ కార్యక్రమాని ్న ప్రభుత్వం ఏర్పాటు చేసిందని గ్రామస్థాయి, మండల స్థాయి, జిల్లా స్థాయి పలు క్రీడల్లో ఈ ఆడుదాం ఆంధ్రా నిర్వహించనున్నట్లు ఎంపిడిఓ జాషువా తెలిపారు.

## స్కానింగ్ సెంటర్‌లు ఆకస్మిక తనిఖీ

**డిఎంఅండ్‌హెచ్ఎఓ డాక్టర్ శైలజ**

**మదనపల్లెక్రైం, జనవరి 10 ప్రభాతవార్త :**



పట్టణంలోని పలు స్కానింగ్ సెంటర్, పట్టణ ఆరోగ్య కేంద్రాలను డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ శైలజ బుధవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈసందర్భంగా శైలజ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పట్టణంలోని వివిధ స్కానింగ్ సెంటర్లు, ఆరోగ్య కేంద్రాలను తనిఖీ నిర్వహించామని సంబంధిత సిబ్బందికి తగు సలహాలు, సూచనలు ఇచ్చినట్లు తెలిపారు. స్కానింగ్ మిషన్, రిజిష్టర్లను, రికార్డులను పరిశీలించారు. 2025లోపు టిబి రహిత దేశం కోసం కేంద్ర స్థాయి నుంచి క్షయరోగుల కేసులను గుర్తించాలని, జనాబాలో విరివిగా పరీక్షలు నిర్వహించాలని తెలిపారు. డిప్యూటి డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ లక్ష్మీ ఆధ్వర్యంలో ఆరోగ్య కేంద్రాల పరిశీలన చేశారు. డాక్టర్లు, ల్యాబ్‌టెక్నిషియన్‌లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.కార్యక్రమంలో డాక్టర్లు సల్మాన్, భార్గవి, కీర్తిప్రియ, మోహత్, విష్ణువర్ధన్, సూపర్‌వైజర్ ప్రభాకర్, డిపిఎంఓలు వేణుగోపాల్, శ్రీనివాసులు, టిబి విభాగం సిబ్బంది శాంతి, సుశీల, వనజకుమారి, తరుణ్, సునీత, ల్యాబ్ టెక్నిషియన్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## మానవజన్మ ఆధ్యాత్మిక చింతనలో సార్థకత చేసుకోవాలి

**చిన్మయ మిషన్ అధ్యక్షుడు తురియానంత సరస్వతి**

**రాయచోటి,జనవరి10,ప్రభాత వార్త :**



మానవజన్మ ఆధ్యాత్మిక చింతనలో సార్థకత చేసుకోవాలని ఆధ్యాత్మిక భవనాలను అలవర్చుకుంటే మానసిక ప్రశాంతత చేకూరుతుందని చిన్మయమిషన్ అధ్యక్షుడు తురియానంద సరస్వతి అన్నారు. రాయచోటి శ్రీసాయి ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం చిన్మయ మిషన్, కడప ఆధ్యాత్మిక సంస్థ ఆధ్వర్యంలో ట్రాన్స్ఫర్మింగ్ ఇండియాన్స్ టుట్రాన్స్ఫర్మింగ్ అనే అంశంపై అధ్యాత్మిక ప్రవచన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య ప్రవచన కర్తగా చిన్మయ మిషన్ ప్రసిడెంట్ శ్రీ తురియానంద సరస్వతి హజరయ్యారు. ఈ సందర్భంగా హజరైన విధ్యార్థినీ విధ్యార్థులనుద్దేశించి వారు మాట్లాడుతూ నేటి సమాజంలో మనుషుల మధ్య ఆప్యాయతలు సన్నగిల్లుతున్నాయన్నారు.సాటి మనుషులను ప్రేమించలేని స్థితిలో మనిషి మనుగడ సాగిస్తుండడం వల్లే నేరాల సంఖ్య పెరిగిపోతున్నాదన్నారు. ఎంతో మంది భారతీయులు మేధావితనం, త్యాగ కృషి వరుల వలన భారత దేశం అన్ని విధాల అభివృద్ది దిశలో పయనిస్తుందని వివరించారు.ఈ కార్యక్రమంమలో డాక్టర్ బయ్యారెడ్డి, డాక్టర్ హరణి, పెబ్బిసెట్టి సురేష్, రాయచోటి చిన్మయ మిషన్ సేవకురాలు సృజన, కళాశాల అధ్యాపకులు యరియు విధ్యార్థులు పాల్గొన్నారు.

## డెమొక్రటిక్ పీఆర్‌టీయూ వైఎస్సార్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎన్నిక

**బద్వేలు , జనవరి10 (ప్రభాతవార్త ):**



డెమొ క్రటిక్ పీఆర్‌యూటీ రాష్ట్ర కార్యాలయం విజయవాడ నందు రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ బి.శ్రీను, ఎమ్మెల్సీ కల ్పలత సమక్షంలో వైఎస్సార్‌జిల్లా డెమొక్రటిక్ పీఆర్‌టీయూ వైఎస్సార్ జిల్లా అధ్యక్షునిగా గోపవరం మండల శిలంవారిపల్లె ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయునిగా పనిచేయనున్న మాను గుంట రవిశంకర్, అట్లూరు మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అట్లూరు నందు భౌతికశాస్త్ర ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న విద్యాధర్ లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు రవిశంకర్ మాట్లాడుతూ ఉపాధ్యాయ హక్కులు సాదించేక్రమంలో తమవంతు పాటు పడుతానని, జిల్లాలోని ఉపాధ్యాయులు తమ సమస్యలు తమ దృష్టికి తీసుకొచ్చినట్లయితే వాటిని అధికారుల సహకారంతో పరిష్కారమే ధ్యేయంగా తన శాయశక్తులా కృషిచేస్తా నని తెలిపారు. అలాగే తమపై నమ్మకముంచి జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శు లుగా ఎన్నుకున్న రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ శ్రీను, ఎమ్మెల్సీ కల్పలతలకు వారు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవాధ్యక్షునిగా సెల్వరాజ్, జిల్లా వర్కింగ ప్రెసిడెంట్‌గా కూరాకు రవి, రాష్ట్ర అసోసియేషట్ అధ్యక్షులుగా రాజా రఘువర్ధన్, జిల్లా ఉపాధ్యక్షులుగా ఆనంద్‌లను ఎన్నుకున్నట్లు తెలిపారు .

## పెండింగ్ బకాయిలు తక్షణమే చెల్లించాలి

**బద్వేలు రూరల్ , జనవరి10 (ప్రభాతవార్త ):**



పెండింగ్‌లో ఉన్న డిఎ, పీఆర్‌సీ, పీఎఫ్, ఏపీజీఎల్ఐ సరెండర్ లీవ్ తదితర బకాయిలను తక్షణమే చెల్లించాలని ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు శెట్టెం చెన్నయ్య పేర్కొన్నారు. బుధవారం సరస్వతి శిశుమందిర్ నందు నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం బద్వేలు మండల సమావేశం జిల్లా అధ్యక్షులు శెట్టెం చెన్నయ్య అధ్యక్షతన జరిగింది. ఇటీవల కాలంలో ఉద్యమ బాటలో ఉన్న అంగన్వాడీల న్యాయపరమైన డిమాండ్లను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని దీనికి ఆపస్ సంపూర్ణ మద్ధతు ఉంటుందన్నారు. సీపీఎస్ స్థానంలో ఓపీఎస్‌ను అమలు చేయాలని కోరారు. అనంతరం ఆప్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

**ఆపస్ నూతన కార్యవర్గం ఎన్నిక :**

ఆపస్ బద్వేలు మండల శాఖ అధ్యక్షులుగా రెడ్డిచర్ల రామక్రిష్ణం రాజు, ప్రధాన కార్యదర్శి సుబ్బరామిరెడ్డి, ఆర్థిక కార్యదర్శిగా శ్రీనివాసులు, గౌరవాధ్యక్షులుగా నారాయణ, ఉపాధ్యక్షులుగా అనురాధ, వెంకటస్వామి, కార్యదర్శిగా శివకుమారి, మరియు కార్యవర్గ సభ్యులను ఎన్నుకోవడం జరిగిందన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ మండలంలో ఉపాధ్యాయులకు ఎలాంటి సమస్యలు తమ దృష్టికి తీసుకువచ్చినట్లయితే సంబంధిత అధికారులు జిల్లా, రాష్ట్రనాయకుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామన్నారు.పూర్వపు జిల్లా అధ్యక్షులు రామకోటిరాజు, జిల్లా కార్యదర్శి జనార్ధన్ రాజు, కేశవరెడ్డి, తిరుమలరెడ్డి, రమణ, మండల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వీక్షిత్ భారత్ సంకల్పయాత్ర

**చిన్నమండెం, జనవరి 10(ప్రభాతవార్త):**



మండలంలోని దేవగుడిపల్లె, కేశాపురం గ్రామాల్లో బుధవారం వీక్షిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న 17 రకాల పథకాల గురించి ప్రజలకు వివరించారు. అలాగే డ్రోన్ ద్వారా పొలాలకు మందులు పిచికారీ చేసే విధానాన్ని డెమో ద్వారా చూపించారు. అలాగే కేంద్ర ప్రభుత్వం పేదలకు ఉచితంగా గ్యాస్ కనెక్షన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ దివ్య, వ్యవసాయ అధికారి గీత, ఈఓపీఆర్‌డీ పవన్‌కుమార్, ఆపీఓ మాధవి, ఏపీఎం, పంచాయతీ కార్యదర్శులు, అన్ని శాఖల అధికారులు, సర్పంచులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించాలని 'గొబ్బెమ్మ'కు మొరపెట్టుకున్న అంగన్వాడీలు

**రాజంపేట అర్బన్, జనవరి 10 ప్రభాతవార్త**



ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి మంచి బుద్ధి ప్రసాదించాలని అంగన్వాడి టీచర్‌లు గొబ్బెమ్మ తల్లికి మొరపెట్టుకున్నారు. ఈ మేరకు 30వ రోజు సమ్మెలో భాగంగా బుధవారం స్థానిక ఐసిడిఎస్ కార్యాలయం వద్ద గౌరమ్మకు పూజించి తమ సమస్యలు పరిష్కరించేలా న్యాయం చేయాలి తల్లి అంటూ గొబ్బియాల పాటలు పాడారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. 30 రోజులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వం స్పందించకపోవడంపై ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి యూనియన్‌కు చెందిన జోష్న, సర్జ, మాధవి తదితరులు పాల్గొన్నారు.

## బ్యాంకుల వద్ద అధికారులు చోరీల పట్ల జాగ్రత్తగా ఉండాలి

**- సూచనలిచ్చిన పోలీసులు**

**ఓబులవారిపల్లె, జనవరి 10, ప్రభాతవార్త:**



రైల్వేకోడూరు నియోజకవర్గంలో పలు పట్టణాల్లో పలు గ్రామాల్లోనూ దొంగలు సంచరిస్తున్నట్లు పోలీసులు బ్యాంకు అధికారులకు, గ్రామస్థులకు చోరీల పట్ల జాగ్రత్తగా ఉండాలని రైల్వేకోడూరు సీఐ మధుసూదన్‌రెడ్డి, ఓబులవారిపల్లె ఎస్సై శ్రీకాంత్‌రెడ్డిలు సూచనలు, సలహాలు చేశారు. ఈ సందర్భంగా వారు బుధవారం బొమ్మవరం, బీపీ రాజుపల్లిగ్రామాల్లో పర్యటించి దొంగతనా లపైన అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచించారు.

## స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్‌ను సత్కరించిన మున్సిపల్ చైర్మన్



**బద్వేలు రూరల్ , జనవరి10 (ప్రభాతవార్త ):**

స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమితులైన గాజులపల్లె కేశవరెడ్డిని బుధవారం మున్సిపల్ చైర్మన్ వాకమళ్ల రాజగోపాల్‌రెడ్డి , మార్కెట్‌యార్డు డైరెక్టర్ పుత్తా శ్రీరాములుతో పాటు పలువురు కేశవరెడ్డిని పట్టు శాలువా, పూలమాలలతో సత్కరించి స్వీట్ తినిపించి వారికి అభినందనలు తెలిపారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ వాకమళ్ల రాజగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ పార్టీలో కేశవరెడ్డి సేవలను గుర్తించి వారిని స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమించడం సంతోషకరమన్నారు. వైసీపీ పార్టీ బలోపేతానికి పార్టీ ఆవిర్భావం నుంచి వారి శక్తి వంచన లేకుండా కృషిచేస్తూ గతంలో జరిగిన ఎన్నికలలో భారీ మెజార్టీకి తనవంతు చేసిన కృషిని గుర్తిస్తూ అధిష్టానం ఆయనకు ఈపదవిని అందజేసిందన్నారు. టీడీపీకి కంచుకోట అయిన చిన్నకేశంపల్లెలో సైతం తనదైన ముద్రతో వైసీపీ హవాను నడిపించి తన సత్తా ఏమిటో చూపించారని, గతంలో జరిగిన ఎని ్నకలలో వైసీపీకి భారీ మెజార్టీని తీసుకురావడంలో ఆయన కృషి ఎనలేదనిదన్నారు. రాబోయే ఎన్నికలలో కూడా ఎమ్మెల్యే అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించేందుకు నిరంతరాయంగా ప్రజలలో ఉంటూ ప్రతి గడపకు ప్రభుత్వ పథకాలను తీసుకెళ్లాలని కోరుతూవారి సేవలను కొనియాడారు.

**మున్సిపల్ చైర్మన్ ఘన సన్మానం:**

మున్సిపల్ చైర్మన్ వాకమళ్ల రాజగోపాల్‌రెడ్డిని బుధవారం ఏపీ స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ గాజులపల్లె కేశవరెడ్డి వారి అభిమానులతో కలిసి శాలువా, పూలమాలలతో చైర్మన్‌ను సత్కరించి స్వీట్ బాక్స్ అందజేసి అభినందనలు తెలిపారు. అనంతరం కేశవరెడ్డి మాట్లాడుతూ తాము పార్టీలో చేసిన సేవలను గుర్తించి తనకు స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్‌గా అవకాశం కల్పించిన ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్మన్, అడా చైర్మన్, మార్కెట్‌యార్డు చైర్మన్ పుత్తా శ్రీరాములు, మాజీ వైస్ చైర్మన్ కరెంటు రమణారెడ్డితో పాటు పలువురు నాయకులు ప్రత్యేక అభినందనలు తెలిపి పార్టీ బలోపేతానికి శక్తి వంచనలేకుండా కృషి చేస్తామని కోరారు.కార్యక్రమంలో తుమ్మలపెంట సుధాకర్, పంగా చెన్నక్రిష్ణారెడ్డి, బిజివేముల రమణారెడ్డి, ఓబులరెడ్డి, పుల్లయ్య, చంద్ర, కౌన్సిలర్ దుద్దుకూరు సత్యనారాయణ, మధుసూధన్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## నీటి దాహం తీర్చిన ఎంపీ మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే చింతల

**కేవి.పల్లె, జనవరి 10 ప్రభాతవార్తః**

మండలంలోని గోరంట్లపల్లె గ్రామానికి చెందిన కంబిరెడ్డిగారిపల్లె నందు ప్రజలకు నీటి కొరత ఏర్ప డటంతో ఈవిషయాన్ని రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డి, పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి దష్టికి తీసుకుపోగా బోరు డ్రిల్లింగ్ వేయించి నీటిదా హం తీర్చారు. కంబిరెడ్డిగారిపల్లెలో ప్రజలు ఎంపీకి, ఎమ్మెల్యేకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

## శ్రీ కృష్ణ ఆలయంలో రంగువల్లుల పోటీలు

**విజేతలకు బహుమతులు ప్రధానం**

**ప్రొద్దుటూరు, జనవరి 10, ప్రభాతవార్త**



ప్రొద్దుటూరు పట్టణంలోని శ్రీకృష్ణాలయ యాదవ సేవాసమితి ఆధ్వర్యంలో అధ్యక్షులు చల్లా రాజగోపాల్ పర్యవేక్షణలో బుధవారం నిర్వహించిన రంగువల్లుల పోటీలలో మహిళలు ఎంతో ఉత్సాహంగ పాల్గొని అత్యంత సుందరంగా ముగ్గు లను ప్రదర్శించారు. ఈ రంగవల్లుల పోటీల న్యాయ నిర్ణయితలుగా ప్రముఖ గైనకాలజిస్ట్ వైద్యులు డాక్టర్ జ్యోతి, ఎస్ఐ హైమావతి మరియు కుమారీలు వ్యవహరించారు. ఈ సంధర్భంగా విజేతలుగా నిలిచిన మహిళలకు అధ్యక్షులు చల్లా రాజగోపాల్ ఆధ్వర్యంలో బహుమతులు ప్రధానం చేశారు. మొదటి బహు మతి సుమలతలు ఉన్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు చల్లా రాజగోపాల్ మాట్లాడుతూ శ్రీకృష్ణాలయ యాదవ సేవాసమితి ఆధ్వర్యంలో ఆలయంలో మొదటిసారిగా రంగవల్లుల పోటీలు నిర్వహించామని తెలిపారు. ఇప్పటి నుండి ప్రతి సంవత్సరం రంగవల్లుల పోటీలు నిర్వహించాలన్నదే తన ఆకాంక్ష అన్నారు. రంగ వల్లుల పోటీల విజేతలకు ఆయన అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో కమిటి ప్రధాన కార్యదర్శి గండి ఆంజనేయులు, మూరబోయిన శ్రీనివాసులు, రిటైర్డ్ టీచర్ సుబ్బరాయుడు, శివ మహిళలు పాల్గొన్నారు.

## ప్రతిఒక్కరు మొక్కలు నాటి సంరక్షించాలి

**వేంపల్లె, జనవరి 10, ప్రభాతవార్త ః**



ప్రతిఒక్కరు మొక్కలు నాటి సంరక్షించాలని వేముల జడ్పీటీసీ సభ్యుడు బయపురెడ్డి పేర్కొన్నారు. వేములలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ రామసుబ్బయ్య ఆధ్వర్యంలో బుధవారం మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ గంగాదేవి, మండల వైఎస్ఆర్‌సీపీ కన్వీనరు సాంబశివారెడ్డి, సర్పంచి సాకే నారాయణమ్మ, మండల కోఆప్షన్ సభ్యుడు మహబూబ్‌పీరాలు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ సభ్యుడు బయపురెడ్డి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు మొక్కలే కీలకం అన్నారు. వీలైనన్ని చోట మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని తెలిపారు. భావితరాలకు హరిత సంపదను అందించేందుకు కృషి చేయాలని అన్నారు. కళాశాల అభివృద్ధికి తమ వంతు కృషిచేస్తామని హామీఇచ్చారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు రవిశంకర్, శ్రీనివాసులు, బాలయ్య, సుబ్బరాయుడు, అంజాద్‌అలీ, బోధనేతర సిబ్బంది స్వర్ణ, విజయ్, శోభ, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సమస్యలపై స్పందిస్తాం

**రైల్వేకోడూరు రూరల్, జనవరి 10 ప్రభాతవార్త**

రైల్వేకోడూరు మండల పరిధిలో ఉన్న ఉపా ధ్యాయ సమస్యలపై స్పందిస్తామని, సమస్యలను కూడా పరిష్కరిస్తామని రైల్వేకోడూరు మండలశాఖ ఉపాధ్యాయ సంఘ నేతలు, మండలశాఖ అధ్యక్షులు ఎం.నరసిం హులు, ప్రధాన కార్యదర్శి కె.బాల గంగాధర్, ఆర్థిక కార్యదర్శిగా ఒ.రాజన్న ఎని ్నకైనట్లు జిల్లా ఆర్థిక కార్యదర్శి పోకూరు బాలసుబ్రమణ్యం తెలిపారు. ముఖ్యంగా మండలంలో నూతన శాఖగా ఏర్పడిన ఉపాధ్యాయ సంఘం రానున్న రోజుల్లో ఉపాధ్యాయ సమస్యల పట్ల స ్పందించి అన్నివిధాల ఉపాధ్యాయులకు అండగా ఉంటామని వారు అన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ సీనియర్ నేతలు బీదం సుబ్బరాయుడు, ఎం.నరసరామిరెడ్డి, బివి విక్రమ్‌వర్మ, వై.రామక్రిష్ణయాదవ్, మస్తాన్‌బాషా, బి.కుమార్, ఎం.అంజయ్య తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

## గుంతలు బాబాయ్... గుంతలు...

**పూడ్చండి మహాప్రభో**

**రైల్వేకోడూరు రూరల్, జనవరి 10 ప్రభాతవార్త**



తిరుపతి - రైల్వేకోడూరు ప్రధాన రహదారిలో వాహనాల్లో ప్రయాణం చేయాలంటే నరకాన్ని తలపిస్తున్నదని వాహనదారులు ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా ఇటీవల కురిసిన భారీ వర్షాలకు తిరుపతి ప్రధాన రహదారి రోడ్డు అత్యంత భయం కరంగా గుంతల మయమైందని ప్రయాణికులు కూడా ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా ఇటీవల కాలంలో వాహనాల్లో వెళుతూ ఎన్నో ప్రమాదాలు కూడా జరిగాయని, సంబంధిత ఆర్ అండ్ బి అధికారులు చొరవ చూపి ప్రధాన రహదారిని గుంతల మయమైన రోడ్డును పూడ్చాలని వాహనదారులు కోరుతున్నారు.

## క్రీడా నైపుణ్యం వెలికితీయడమే ప్రభుత్వ లక్ష్యం

**వేంపల్లె, జనవరి 10, ప్రభాతవార్త ః**



గ్రామీణుల్లో దాగి ఉన్న క్రీడా నైపుణ్యం వెలికితీయడమే ప్రభుత్వ లక్ష్యమని వేంపల్లె జడ్పీటీసీ సభ్యుడు రవికుమార్‌రెడ్డి, ఎంపీపీ లక్ష్మిగాయత్రిలు అన్నారు. వేంపల్లెలోని జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో బుధవారం ఎంపీడీవో దివిజ సంపతి ఆధ్వర్యంలో నిర్వహించిన ఆడుదాం ఆంధ్రా క్రీడాపోటీలను జడ్పీటీసీ సభ్యుడు రవికుమార్‌రెడ్డి ప్రారంభించారు. కబడ్డీ, క్రికెట్, బ్యాట్మింటన్ పోటీలు నిర్వహించారు. అలాగే వేంపల్లె మండలంలోని పలు సచివాలయాల నుండి క్రీడాకారులు హాజరై ఉత్సాహంగా పోటీలలో పాల్గొన్నారు. గెలిచిన క్రీడాకారులకు జడ్పీటీసీ సభ్యుడు రవికుమార్‌రెడ్డి, ఎంపీడీవో దివిజ సంపతి, ఎంపీపీ గాయత్రి, వైస్‌ఎంపీపీ బాబాషరీఫ్, ఎంపీటీసీలు కటిక చంద్ర, రహంతుల్లా ఖాన్, కోఆప్షన్ సభ్యులు హసానయ్య, తదితరులు పాల్గొన్నారు.

